


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 207 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 05 గురువారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

### పక్కా వ్యూహంతో కమలం అడుగులు

### బీసీ, ఎస్సీలకు దగ్గరయ్యే ప్లాన్

### ఇద్దరు అగ్ర నేతలపై బీజేపీ ఫోకస్

### బీసీ, ఎస్సీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు

### అసెంబ్లీపై కమలం జెండా ఎగరవేయడమే లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 4, నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం

మిగతా 2లో

## తల్లుల దీవెనలతోనే బయటపడ్డాం

### సుడిగాలి గ్రామల వైపు వెళితే పెను విధ్వంసం జరిగేది

### రాష్ట్ర మంత్రి సీతక్క



సీతక్క సమ్మక్క సారలమ్మ దీవెనలతోనే ప్రజలంతా సురక్షితంగా బయటపడ్డారని, గ్రామాల వైపు సుడిగాలి మళ్లితే పెను విధ్వంసం జరిగేదని రాష్ట్ర మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తంచేశారు.

2

## బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ రిలీజ్

### హరియాణా సీఎం నాయబ్ సింగ్ లాడ్వా నుంచే పోటీ

2



మరికొద్ది రోజుల్లో హరియాణా అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో బీజేపీ దూకుడు పెంచింది! ఎన్నికల బరిలో దిగనున్న అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 67 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇటీవల పార్టీలోకి చేరిన వారికి కూడా బీజేపీ పోటీ చేసే అవకాశం కల్పించడం గమనార్హం.

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### మంత్రి శ్రీధర్‌బాబు



రాష్ట్రంలో వరద ప్రమాదాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

2

## వరద రాజకీయం ?

### ఖమ్మం జిల్లాలో వరద ప్రాంతాల్లో పర్యటించిన విపక్షం, అధికార పక్షం

### బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకుల దాడి !

### మేము చేయలేదంటున్న హస్తం పార్టీ

### ప్రజలు అన్నీ గమనిస్తున్నారంటున్న గులాబీ నేతలు



ఖమ్మం, సెప్టెంబర్ 4, నీట మునిగిన ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సందర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు మంగళవారం భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీమంత్రులు ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలను పరామర్శించారు. మున్నేరు వరదను అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శిస్తున్న క్రమంలో.. ఆయన వాహనంపై కొంతమంది వ్యక్తులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో భారత రాష్ట్ర సమితి నేతలు గాయపడ్డారు. ఇందులో ఒకరికి కాలు విరిగింది. అతడిని పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ ఘటన మంచి కంటి నగర్ లో చోటుచేసుకుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత రాష్ట్ర సమితి నేతలపై జరిగిన దాడిని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పు పట్టారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం

మిగతా 2లో



### వరద రాజకీయం

దారుణమన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు..పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం వారిలో పేరుకుపోయిన అసహనానికి నిదర్శనమని కేటీఆర్ ఆరోపించారు."కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలకు సేవ చేయడం చేతకావడం లేదు. సాయం చేస్తున్న నేతలను చూసి ఓర్వలేక పోతున్నారు. అందువల్లే దాడులకు తెగబడుతున్నారు. ప్రభుత్వం ప్రజలను నిర్లక్ష్యం చేసింది. అందువల్లే వారికి మేము అండగా ఉంటున్నాం. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఇది మా తప్పా? ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటు. ఈ ఘటనకు ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత తీసుకోవాలి. మాపై ఎన్ని దాడులు చేసినా సరే ప్రజలకు అండగా ఉంటాం. ప్రజల వద్దకు వెళుతూనే ఉంటాం. మమ్మల్ని ఎవరూ ఆపలేరు. కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదు. దద్దమ్మ పాలన సాగిస్తోంది. ప్రజల మొత్తం గమనిస్తున్నారు. కచ్చితంగా వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతారని" కేటీఆర్ హెచ్చరించారు.మరోవైపు మాజీ మంత్రులపై దాడులు చేసింది తాము కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు బురద రాజకీయం చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏంటని వారు అంటున్నారు. చరిత్రలో కనివిని ఎరుగని స్థాయిలో వరద వచ్చిందని.. అయినప్పటికీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని వారు వివరించారు. ప్రభుత్వంపై చవకబారు విమర్శలు చేస్తే.. వాటికి సరైన స్థాయిలో సమాధానం చెబుతామని వారు పేర్కొంటున్నారు.

### తల్లుల దీవెనలతోనే బయటపడ్డాం:

హైదరాబాద్, సెప్టెంబర్ 4: సమ్మక్క సారలమ్మ దీవెనలతోనే ప్రజలంతా సురక్షితంగా బయటపడ్డారని, గ్రామాల వైపు సుడిగాలి మళ్లితే పెను విధ్వంసం జరిగేదని రాష్ట్ర మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తంచేశారు. ములుగు అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలడంపై పీసీసీఎఫ్, డీఎఫ్‌వో, స్థానిక అటవీ అధికారులతో బుధవారం సచివాలయంలో సమీక్షించారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చొరవ తీసుకోవాలని, తిరిగి చెట్లు పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సీతక్క విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల విరాళం

హైదరాబాద్: వరద బాధితులను ఆదుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎంపిలు, ఎంఎల్ఎలు ముందుకొచ్చారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయం మేరకు బుధవారం సిద్దిపేటలో మాజీ మంత్రి హరీశ్ రావు విరాళాలను ప్రకటించారు. కాగా, ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో సహాయక చర్యలు చేపట్టిన విషయం విదితమే.రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులైన సంగతి తెలిసిందే.

### వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 4: రాష్ట్రంలో వరద ప్రమాదాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఐటీ,



పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. ఈ విషయమై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకం 8 లోక్‌సభ స్థానాలిచ్చి బీజేపీకి ప్రాణం పోశారని, ఇప్పుడు ప్రజలు ఆపదలో ఉన్నందున వారిని ఆదుకోవాలని కోరారు. వర్షాలకు 14 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోగా, దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంట, ఆస్తుల నష్టం సంభవించిందని మంత్రి తెలిపారు. వరదల వల్ల రూ.5,500 కోట్ల నష్టం జరుగగా, తక్షణ సాయంగా కేంద్రం రూ.2,000 కోట్లు విడుదల చేయాలని కోరారు.

### 2028 టార్గెట్ ?

నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

### బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ రిలీజ్

హరియానా: తొలి జాబితా ప్రకారం, లాడ్వా నియోజకవర్గం నుంచి సీఎం నాయబ్ సింగ్ సైనీ పోటీ చేయనున్నారు. బద్లీ నుంచి రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ ధంకర్, అంబాలా కాంట్ నుంచి సీనియర్ పార్టీ నేత అనిల్ విజ్ బరిలోకి దిగనున్నారు. ఇటీవల బీజేపీలో చేరిన దేవేందర్ సింగ్ బబ్లీ, సంజయ్ కబ్లానా, శ్రుతి చౌధరీ తోహానా, బెరీ, తోషమ్ స్థానాల నుంచి పోటీ చేయనున్నారు.కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ కుమార్తె ఆర్తీ సింగ్ రావు అటెలి నుంచి పోటీ చేయనున్నారు. కెప్టెన్ అభిమన్యు, కుల్దీప్ బిష్ణోయ్ కుమారుడు భవ్య బిష్ణోయ్, మాజీ ఎంపీ సునీతా దుగ్గల్ పేర్లు కూడా తొలి జాబితాలో ఉన్నాయి. 90 అసెంబ్లీ స్థానాలు ఉన్న హరియాణాలో అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా ఇటీవల అక్టోబర్ 5కు ఈసీ మార్చింది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని తొలుత నిర్ణయించగా, జమ్ముకశ్మీర్‌తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు. బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన వినతి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. దుష్యంత్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని జననాయక జనతా పార్టీ (జేజేపీ)తో పొత్తు పెట్టుకుని గద్దెనెక్కింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికారంలో ఉన్న బీజేపీ హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. అయితే తీవ్ర ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఓడించి ఈసారి ఎలాగైనా గద్దెనెక్కాలని గట్టి పట్టుదలతో ఉంది.

## దివాసీ మహిళ ఘటనపై ఆరా..డిజిపికి బండి సంజయ్ ఫోన్

ఆదిలాబాద్ జిల్లా జైనూర్ మండలం దేవుగూడకు చెందిన ఆదివాసీ మహిళ (45)పై గత నెల 31న ఆటోడ్రైవర్ షేక్ మగ్దూం లైంగిక దాడికి యత్నించిన ఘటనపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర డిజిపిని ఆరా తీశారు. కేంద్రమంత్రి బుధవారం డిజిపి జితేందర్‌కి ఫోన్ చేసి ఈ సంఘటనపై ఆరా తీశారు. గత నెల 31న ఘటన జరిగితే ఇంత ఆలస్యంగా వెలుగులోకి రావడానికి గల కారణాలపై డిజిపిని అడిగి తెలుసుకున్నారు. జైనూర్‌లో తలెత్తిన ఉద్రిక్తత పరిస్థితులకు ఉన్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ మహిళ కేసు పూర్వాపరాలను, ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకోకపోవడానికి కారణాల ఏమిటని అడిగారు.ఆదివాసీ మహిళపై లైంగిక దాడికి యత్నించడమే కాకుండా విచక్షణారహితంగా దాడి చేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లుగా చిత్రీకరించేందుకు కుట్ర చేసిన నిందితుడు షేక్ మగ్దూంకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సంజయ్ డిజిపిని కోరారు. మహిళలపై హత్య, అత్యాచారాలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠిన శిక్షలు తప్పవనే సంకేతాలు పంపాలని సూచించారు. అదే సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఆదివాసీ హక్కులకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రయాణీకులకు తెలంగాణ ఆర్‌టిసి శుభవార్త

భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయి ఇబ్బంది పడుతున్న తెలుగు ప్రజలకు ఊరట కల్గించే శుభవార్త తెలంగాణ ఆర్‌టిసి చెప్పింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో రాకపోకలు సాగించే వారి కోసం టికెట్ ధరలో 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్‌టిసి ప్రకటించింది. రాజధాని ఎసి, సూపర్ లగ్జరీ బస్సులలో ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సంస్థ కోరింది. ముందస్తు రిజర్వేషన్ కోసం ని సంప్రదించాలని సూచించింది. ఈ విషయాన్ని టిజిఎస్ ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.ప్రయాణికులకు ఆర్టీసీ భారీ ఊరట భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి. అనేక ప్రాంతాల్లో జాతీయ రహదారులు కొట్టుకు పోవడంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు ఆగిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ విజయవాడ మధ్య ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ధరలో 10% రాయితీ కల్పిస్తున్నట్టు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు. ఇది అన్ని ఏసీ, రాజధాని, సూపర్ లగ్జరీ బస్సులో వర్తిస్తుందని, ముందస్తు రిజర్వేషన్స్ ఆర్టీసీ అధికారిక వ్సైట్ లో చేసుకోవాలని అధికారులు ప్రయాణికులకు తెలియ జేశారు.

### ఖమ్మం జిల్లాలో 7,500 ఇండ్ల మునక

**బాధితులందరికీ అండగా ఉంటాం : తుమ్మల**

ఖమ్మం, సెప్టెంబర్ 4 : మున్నేరు వరదల కారణంగా ఖమ్మం నగరంలో సుమారు 5 వేల ఇండ్లు, ఇతర ప్రాంతాల్లో మరో 2,500 కలిపి మొత్తం 7,500 ఇండ్లు ముంపునకు గురయ్యాయని ప్రాథమికంగా అంచనా వేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి నివేదికలు వస్తాయని తెలిపారు.




వరద బాధితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఖమ్మంలోని కేఎంసీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గురు వారం నుంచి బాధితుల ఖాతాల్లో నగదు జమచేస్తామన్నారు. బురద తొలగింపు కోసం 100 ట్రాక్టర్లు, 50 జేసీబీలు, 70 ట్యాంకర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్, కేఎంసీ కమిషనర్ అభిషేక్ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బీసీ జన కుల గణన చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికల జరపాలి...









**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ పట్టణంలోని డిండి హైవే రోడ్ లో తాటుకోల్ ఎక్స్ రోడ్ నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసినారు. రోడ్డు దిగ్వర్ణం చేశారు. రాకపోగల వాహనాలు ఇరువైపులా ఆగిపోయినాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.గతంలో అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ విషయంలో మభ్యపెట్టి మోసం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ 9 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం. బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.

హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో బత్తుల సిద్దేశ్వర పటేల్, జక్కని సంజయ్ కుమార్ నేత, వరంగల్ జిల్లా గీసుకొండలో ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుండగా ప్రభుత్వము ప్రజల మనోభావాలు, ప్రాణాల కంటే అగ్రవర్ణ నాయకులు అధికారమే ధ్యాసగా చూస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం బీసీ జన కులగలను జరిపి తర్వాతే 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా ప్రభుత్వం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బీసీ సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు కూరెళ్ళ కృష్ణ చారి,బీసీ మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, నల్గొండ జిల్లా బీఎస్పీ మహిళా అధ్యక్షురాలు కొండ లలిత,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీనివాసు, బిజెపి యువజన రాష్ట్ర నాయకులు పగిళ్ల సాగర్, గౌరోజు బ్రహ్మచారి,వడ్డెర సంఘం డివిజన అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,మేదర సంఘం అధ్యక్షులు బొమ్మిడి వెంకటయ్య,ఓ బి సి మండల అధ్యక్షులు కడ్తాల బాలస్వామి, గౌడుగు సతీష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, నాయి బ్రాహ్మ అధ్యక్షులు కానుగుల మోహన్ బాబు, లింగంపల్లి గోవిందు, లింగంపల్లి యాదయ్య, మీనాక్షి, ముత్తమ్మ, మహమ్మద్ ఫాతిమా, ఎరుకలి వెంకటమ్మ, వనం చంద్రకళ, ఉమా, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ జన్మదిన వేడుక

**అక్షర విజేత,నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో కుమారుడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ జన్మదిన సందర్బంగా ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ ఆధ్వర్యంలో కేక్ కాట్ చేసి చరవాణి ద్వారా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, హన్మడ్లు ,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,శివ కుమార్, కొండల్ రెడ్డి, సర్దార్ నాయక్,సంగు పటేల్,సాయి చరణ్,మాజీ సర్పంచ్ సంతయ్య స్వామి,జ్ఞాన్ రెడ్డి,చామకురా పండు,మంచేందర్,భూసి రెడ్డి,ఫయాజ్,నాగరాజు, కృష్ణ,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# వివరాలు సేకరించాం... ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం

**వరద కుటుంబాలకు అండగా ఉందాం**
**బాధితులకు తోడుగా నిలబడదాం**
**ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందజేయండి**
**వరద ప్రభావిత ప్రాంతాల్లో పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేశాం**
**కోదాడ నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**అక్షరవిజేత కోదాడ.** పాలేరు వాగు పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామాలో వరద నీరు ఇంట్లో చేరి సామాగ్రిలు,వస్తువులు, దుస్తువులు, కొట్టుకుపోయి తినడానికి తిండి లేక అల్లాడుతున్న ముంపు ప్రాంతాల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మూడు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. బాధితులకు తోడుగా నిలబడదామని నియోజవర్గ ప్రజలను కోరారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా విరాళాలు అందజేయాలని కోదాడ ప్రజలను కోరారు. వరద ప్రభావిత కుటుంబాల కొరకు ముంపు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలలో బాధితులు ఉండట కొరకు పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, అక్కడ స్వచ్ఛందంగా ఉండవచ్చు అని తెలిపారు. వైద్య బృందం ముంపు ప్రాంతాల్లో ఏ సహాయం గాని,ఆపద వచ్చిన సహాయం చేయుటకొరకు ఉంటారని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఇండ్లు, కాలువలు,చెరువులు, రోడ్ల వివరాలు అధికారుల ద్వారా సేకరించామని, తద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించి మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. వరద కుటుంబాలకు విరాళాలు అందజేసే వారు కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేయొచ్చని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని మర్చంట్ పల్లి గ్రామానికి చెందిన కాయతి రమేష్(38) అదే గ్రామానికి చెందిన కాయతి స్వప్న ను 2009లో వీరిద్దరికి వివాహం జరిగింది. మర్చంట్ పల్లికి ఇల్లరికం వచ్చాడని చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో కరెంటు పని ఎలక్ట్రిషన్ పనులు చేసేవాడని రోజు వెళ్లే మాదిరిగానే మంగళవారం ఉదయం 8: 30 సమయంలో తన బైక్ బజాజ్ ప్లాటినా%ూ 15 ఖీజ% 8179 పెద్ద శంకరంపేట్ కు వచ్చి రాత్రి 10 గంటలకు తన పనిని



ముగించుకొని తిరిగి మార్చెట్ పల్లి గ్రామానికి వెళ్లి మార్గ మధ్యలో ఉత్తులూరు గేటు దగ్గర అజాగ్రత్తగా బండి నడపడం వలన ప్రమాదవశాత్తు బండి పై నుంచి పడి తలకు బలమైన గాయం కావడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య కాయితీ స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**నియోజకవర్గం లోని కార్యకర్తలకు అండగా జనగమా డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.**

**అక్షర విజేత బచన్నపేట :** బచన్నపేట మండలం



గంగాపురం గ్రామం లో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ ప్రధాన కార్యదర్శి బంధారం క్రాంతి సోదరుడు బంధారం భాస్కర్ అనారోగ్యం తో మరణించగా, విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంటనే విషయాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారికి తెలియజేయగా వారు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించడం జరిగింది. తక్షణమే వారి కుటుంబానికి పది వేయిల రూపాయలు. ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. గ్రామ శాఖా అద్యక్షులు నర్సింహులు ,మండల ముఖ్య నాయకులు ,కార్యకర్తలు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం.



**అక్షరవిజేత సూర్యాపేట్ ప్రతినిధి :**సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల స్థానిక 27 వ వార్డ్ లో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డ్ కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మి కాంతమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం లో గల అన్ని వసతులను ప్రజలు వినియోగించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ లు శారద సునీత అంగన్వాడి ఆయాలు నాగమణి రేష్మ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో శాంతి సమావేశం....



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**వినాయక చవితి పర్వదినం సందర్భంగా దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ముందస్తు శాంతి సమావేశాన్ని నిర్వహించారు. డిఎస్పి గిరిబాబు, ఆర్డీవో శ్రీరాములు మాట్లాడుతూ.. ముస్లిం, హిందూ సోదరులు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి నిమజ్జనాన్ని నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి, సిఐ నరసింహులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పురపాలక సంఘం



ఆధ్వర్యంలో మహిళలకు మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే బాలునాయక్, చైర్మన్ ఆలంపల్లి నరసింహతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, డిఎస్పి గిరిబాబు, కమిషనర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, నీలా రవి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేస్తున్నామని దేవరకొండ



లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లేపల్లి గ్రామంలో యశోద ఆసుపత్రి సౌజన్యంతో గ్రామానికి చెందిన సంకు కొండల్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 300 వందల మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రభాకర్, వనం బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :రెండు నెలల క్రితం రోడ్డు



ప్రమాదానికి గురై హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 11 గంటలకు అకాల మృతి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు దారోజు జానకి రాములు పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి డాక్టర్ రామ్మూర్తి గట్టు శ్రీనివాస్ ఇతరు నాయకులు పాల్గొన్నారు.

## మరో మావోయిస్టు అగ్రనేత..మృతి

అక్షరవిజేత,హన్మకొండ : మావోయిస్టు పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ దాదా రణదేవ్ దాదా కేంద్ర కమిటీ సభ్యుడు,కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర చత్తీస్గడ్ బార్డర్ ఇంచార్జ్ మృతిచెందినట్టు దంతేవాడ పోలీసులు ధ్రువీకరించారు. కాగా మరణించిన అగ్రనేత స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందినట్లు దంతేవాడ ఎస్పి ప్రకటించారు.

## కేశవపురం బంధం పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తా.

### గత పాలకుల నిర్లక్ష్యంతోనే ...దళితుల కష్టాలు

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:గత పాలకుల నిర్లక్ష్యముతో కేశవపురం బంధం పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతోనే రైతులు గ్రామస్తులు కష్టాలు అనుభవిస్తున్నారని త్వరలోనే బంధం పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పడి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేశవపురం గ్రామం వద్దగల బంధమును పరిశీలించి మాట్లాడారు. రైతులు తమ ఆవేదన తెలియపరచగా తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రానున్న రోజులో త్వరితగదన్న బ్రిడ్జి నిర్మాణాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనితోపాటు రావులపల్లి మిరియాల మా నాయకుంట గ్రామంలో వృద్ధురాలు చనిపోయిందని, గొర్రెలు మేకలు పశువులు మృతిచెందాడు తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు కలియ తిరుగుతూ పంట నష్టం పై పూర్తిగా పరిశీలించిన పిదప నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఆవేదన చెందకూడదని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అర్వపల్లి కేజీబీవీ పాఠశాల చెరువు పక్కన పెట్టడం వల్ల





విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు తాసిల్దార్ గ్రామాలు మానిటర్ చేసి తెలియపరచాలని కోరారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి ,ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ అనిల్ కుమార్ ,ఏఇ శ్రీకాంత్ తాసిల్దార్ కంటమయ్య, టిపిసిసి నాయకులు గుడిపాటి నరసయ్య డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ,గ్రామ శాఖ అధ్యక్షులు కోడి సైదులు, గుండ గాని మహేందర్ గౌడ్, సుంకర జనార్ధన్, భాస్కర్ నరసయ్య, జనార్ధన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## ఆర్థిక సాయం అందజేత.

అక్షర విజేత, చండూరు : చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వర్కాల సత్తయ్య (64) మంగళవారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. కాగా బుధవారం మునుగోడు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మృతుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. అంతే కాకుండా మృతుని కుటుంబానికి ఆయన 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ సత్తయ్య మృతి బీఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, గుర్రం వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్త పాటి సతీష్, కౌన్సిలర్లు, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, పెద్దగోని వెంకన్న, గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీష్, కావాలి యాదగిరి, కురుపాటి సుదర్శన్, గోన హరినాథ రావు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట డిఎస్పి రవికుమార్

అక్షరవిజేత,సూర్యాపేట ప్రతినిధి :మద్దిరాల మండల్ కేంద్రంలో నీ మధు గార్డెన్ లో గత 34 సంవత్సరాల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ని పోలీస్ శాఖలు వివిధ హోదాలో పని చేస్తూ మద్దిరాల మండల పోలీస్ స్టేషన్ లో ఎ.ఎస్ ఐ గా ఎన్నో సేవలందించి మండల ప్రజలతో నాయకులతో మమేకమై మన్ననలు పొంది ఈరోజు రిటైర్డ్ అవుతున్న ఎ.ఎస్ ఐ నాగయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి రవికుమార్ వారు మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖలు మీరు చేసిన సేవలు మరువలేనివని మీరు రిటైర్డ్ తర్వాత కూడా మీసేస జీవితంలో సోషల్ సర్వీస్ చేయాలని ఆధ్యాత్మికగా ముందుకు వెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్ ఎస్ఐ వీరన్న ఎస్ఐ మహేంద్ర నాథ్ ఎస్ఐ ఏడుకొండలు ఎస్ఐ మధు నాయుడు జందార్ వీరసోములు హెడ్ కానిస్టేబుల్ మల్లన్న చందు నాగరాజు కృష్ణ వెంకన్న గౌడ్ మండల ప్రజా ప్రతినిధులు తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శిథిలవస్థలో పెన్ పహాడ్ మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి కార్యాలయం

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి పెన్ పహాడ్ మండల కేంద్రంలో గల శిధిలవస్త లో మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి – మండల విద్యాధికారి కార్యాలయం పురాతన కొన్నియాండ్ల కింద నిర్మించిన పాత భవనం శిధిలవస్థకు చేరుకుంది భవనం పై పెచ్చులు ఊడి ఇనుప సువ్వలు వంగి పై కప్పు స్లాపు వంగిపోయినాది ప్రమాదవశాత్తు భవనం కూలిపోయే ప్రమాదం ఉన్నది వర్షం కురిస్తే గదుల గోడలన్నీ చెమ్మగిల్లుతున్నాయి మండల విద్యాధికారి కూర్చునే ప్రధాన గది ఆఫీసుకు సంబంధించిన సామాగ్రిని భద్రపరిచే గది వరండా గోడలు పూర్తిగా ఎప్పుడు భవనం కూలిపోతుందో అనే భయభ్రాంతులతో ఆఫీసు సిబ్బంది భయంగా విధులు నిర్వహిస్తున్నారు మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆఫీసుకు సంబంధించిన కంప్యూటర్స్ పై సూపర్ కాయితాలు కప్పి పైనుంచి నీటి చుక్కలు పడుతున్న సూపర్ కాగితం నీడలో కంప్యూటర్ను తో సిబ్బంది పని చేస్తున్నారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనాన్ని నిర్మించాలని కార్యాలయం సిబ్బంది మరియు అధికారులు పురాతన భవన పరిస్థితిని పరిశీలించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పై అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు..



అక్షర విజేత

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి వేడుకలు

**శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ కల్మేశ్వర్**

**మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిపి కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంతో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక ఒకేసారి వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరకు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలకు ప్రభుత్వం తరపున ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నందున, మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్ఠించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్దులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద శబ్ద కాలుష్యం కలిగేలా డీ.జే సౌండ్లతో హోరెత్తించకుండా భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ఒక్క నిజామాబాద్ నగరంలోనే ఈసారి సుమారు 750 పైచిలుకు సీ.సీ కెమెరాలు నెలకొల్పుతున్నామని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా ౧ అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు కనీసం ఒకటైన సీ.సీ కెమెరాను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్, అదనపు డీసీపీలు కోటేశ్వర్ రావు, బస్వారెడ్డి, ఆర్డీఓలు అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి.

**అక్షర విజేత, నారాయణఖేడ్:**



పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని ప్రమాదవశాత్తు బైక్ కిందపడి తలకు తీవ్రమైన గాయం కావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని మాడుచెట్ పల్లి గ్రామానికి చెందిన కాయతి రమేష్ 38 అదే గ్రామానికి చెందిన కాయతి స్వప్నను 2009లో వీరిద్దరికి వివాహం జరిగి ఇల్లరికం వచ్చాడని



చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఎలక్ట్రిషన్ పనులు చేసేవాడని రోజు వెళ్లే మాదిరిగానే మంగళవారం ఉదయం 8:30 సమయంలో తన బైక్ బజాజ్ ప్లాటినా టిఎస్ 15 %ఖీఎ%8179 పెద్ద శంకరంపేట వచ్చి రాత్రి 10 గంటలకు తన పని ముగించుకొని తిరిగి మాడ్చేట్ పల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఊత్తూ లూరు గేటు దగ్గర అజాగ్రత్తగా బండి నడపడం వలన ప్రమాదవశాత్తు కింద పడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందాడని భార్య కాయితి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శంకర్ తెలిపారు.మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు ఒక వరం

**ఎమ్మెల్యే బాలు నాయక్...**



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై,అర్హులైన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి%ౚ%షాది ముబారక్ చెక్కులను అందజేసిన. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 6గ్యారెంటీ పథకాలు పేదలకు మరింత సహాయం చేకూరుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పెద్దవాళ్ళకు మరింత సహకారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నిరుపేద వాళ్లకు అభివృద్ధి దిశగా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు,గుడి పల్లి తహసీల్దార్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సత్యం రెడ్డి,సత్య నారాయణ,పలువురు గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా..



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్గా చిత్రాల నాగేంద్రనూతనంగా బాధ్యతలు అందజేసిన జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న మౌని,ఎన్నికకు సహకరించిన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ్మా,బిజెపి జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ పట్టణ అధ్యక్షులు గుండాల అంజన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాస్ చండీశ్వర్ హృదయపూర్వక ధన్యవాదాలు.

అక్షర విజేత

# కష్టాల్లో వరద బాధిత కుటుంబాలు

ఆస్తి నష్టం పంట నష్టం వాటిల్లినవాటిని అధికారులు గుర్తించాలి

నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి

లేని పక్షాన బిఆర్ఎస్ నేతలు ధర్నాలకు దిగుతాం

బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి



అక్షరవిజేత కోదాడ. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి, పా, కృష్ణాపురం, గొండ్రియల, కొత్తగూడెం, గ్రామాల్లో పాలేరు వాగు విజృంభించడం తో ఆ గ్రామాలు జలదిగ్బంధం అయ్యాయి. దాంతో ఆస్తి నష్టం, పంట పొలాల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం అర్హులను గుర్తించి నష్టపరిహారం అందించాలని డిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికార యంత్రాంగం ప్రతి గడపకు పంట నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని, లేని పక్షాన ధర్నాలకు దిగుతామని తెలిపారు. బేదభిప్రాయాలు లేకుండా ముంపు గ్రామాలు ఏవైతే ఉన్నాయో స్వచ్ఛందంగా విరాళాలు అందజేయాలని కోరారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్‌కు సన్మానం



అక్షరవిజేత,గాంధారి:గాంధారి మండల కేంద్రంలో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన బండారి పరమేశ్ ను శాలువతో సన్మానించారు కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ సాయికుమార్ మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మీన్ గండ్ల సాయిలు సొసైటీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండల ఎస్సై వెంకట్




రెడ్డి ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అని శెట్టి నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రులకు ఆటంకం కలగకుండా పోలీసులకు సహకరించాలని,అదేవిధంగా వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని,వాహనదారులు సీట్ బెల్ట్,హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోపూరి శ్యామ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ

అక్షర విజేత, నారాయణఖేడ్: కంగ్టి మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా నరేంద్ర మోడీ దేశం పట్ల చేస్తున్నటువంటి అభివృద్ధిని ,సంక్షేమ పథకాలను ప్రజల్లో వివరిస్తూ వచ్చే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని విజయం సాధించేలా ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధికి మద్దతు చేయాలని సభ్యత్వాన్ని చేయాలని అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని వాటిని జనాల్లోకి తీసుకెళ్లి నరేంద్ర మోడీకి సంపూర్ణ మద్దతు పలికేలా ప్రజల్లో సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో కంగిటి మండల బిజెపి ఇన్చార్జ్ జెన్వాడే మధు బిజెపి సీనియర్ నాయకులు దత్తాత్రేయ రవి సురేష్ శ్రీకాంత్ రెడ్డి గోపాల్ రెడ్డి శంకర్ మారుతి గంగాధర్ రవీందర్ రెడ్డి రాం పటేల్ సంతోషరెడ్డి బాలాజీ బస్వ గాజులే నగేష్ తదితరులు పాల్గొన్నారు



# మానవ అభివృద్ధి అంశమే.... ప్రకృతి విధ్వంసం

పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇది ఎప్పటికైనా అనుసరించాల్సిన విషయమే. కానీ మనం ప్రకృతిని హరిస్తూ మన ఎదుగుదల, మనుగాడకు ముప్పు తెచ్చేలా చేసుకుంటున్నాం. మానవ సుఖ జీవనానికి అటవీ సంపద ఎంతో అవసరమని పర్యావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. వృక్షాలు మనిషి ఆశలకు ప్రాణాలు అర్పించి ఎండమావులుగా అవుతున్నాయి. తద్వారా పర్యావరణ కాలుష్యానికి గురవుతున్నాం. వందలాది వృక్షాలు అటవీ జంతువులు కనుమరుగవుతున్నాయి. అభివృద్ధి పేరుతో జీవనాన్ని అంతం చేసుకుంటున్నాం.

ప్రకృతిపై మనిషి పగబడుతున్నాడు. చెట్లను నరికి నదులను కలుషితం చేస్తుండు. ఈ రోజు పకృతి ప్రపంచ సమస్యగా మారింది. వాస్తవంగా మనం చూస్తున్న అడవులు కళ్ళముందే అంతరించిపోతున్నాయన్నది నిజం. విషపూరితమైన ప్రాణవాయువు నుంచి బయట పడాలంటే నరికిన చెట్ల స్థానంలో కొత్త చెట్లను కు ప్రాణం పోయాల్సిందే. ఆడవులను కాపాడాల్సిందే. భూమిపై 33% అడవులు ఉండాలన్నది మన అటవీ విధానం. కానీ ఇప్పుడు 20 శాతానికి పైగా అటవీ సంపద తగ్గిపోయింది. పోడు వ్యవసాయం, ఆక్వా సాగు పేరుతో చెట్లు, మడ అడవులను మాయం చేస్తున్నారు. ప్రకృతి ఆధారంగా మానవ అభివృద్ధికి పాటుపడితే భవిష్యత్తులో సమస్యలే తప్ప సుఖవంత జీవితం దొరకదు.

ఇటీవల పార్లమెంట్లో దేశంలోనే అడవులపై ప్రస్తావన తీసుకొచ్చారు. దేశంలో 33 లక్షలకు పైగా వృక్షాలను ప్రాజెక్టుల పేరుతో నరికేసారని కేంద్ర ఫారెస్ట్ మంత్రి భూపేంద్ర యాదవ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మనకి అర్థమవ్వలసిన అంశం. దీనిపై ప్రజానీకం ఆలోచన చేయాలి. అడవుల మాయం కావడం వల్లే భూతాపం ప్రమాదకరమైన స్థాయికి పెరిగిపోయింది. వాతావరణంలోని మార్పులతో వరదలు, వర్షాలు ముంచెత్తి తీవ్ర నష్టం జరుగుతోంది.మనిషికి పకృతి మొదటి ఆస్తి. విలువైన వనరులను పొదుపు చేసి తరువాత తరాలకు అందించడం మన ముఖ్యమైన విధి గా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకు అన్ని విధాలుగా కట్టుబడి ఉండాలి. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలు, రసాయనాలు, కలుషిత వాయువుల నుంచి మానవ జీవనాన్ని కాపాడాలంటే.. పకృతి తలచుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే విష వాయువులతోనే మనిషి ప్రాణవాయువు ఉక్కిరి బిక్కిరి అయిపోతుంది. నదులన్నీ కలుషితం అయిపోతాయి. వరల్డ్ లోనే మొదటి పది కాలుష్య నగరాల్లో భారత్ 7 వ స్థానంలో ఉందనేది బాధాకరమైన విషయం. ప్రకృతి అటవీ సంపదపై మన ఆలోచనను మార్చుకోవాలి. అభివృద్ధికి పకృతికి ముడి పెట్టకుండా ముందుకు సాగాలి. కానీ అలా లేదు... పరిస్థితి ప్రభావం అంటూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తున్నాం. మన స్వార్థ పూరితమైన ఆశకు నిలువెత్తు



నిదర్శనమే... మొన్న ఉత్తరాఖండ్, కేరళ ప్రళయం, తమిళనాడు, ఘటనలు. తాజాగా ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు వచ్చాయి. తద్వారా మనకు లభించింది భారీ ఆస్తి, ప్రాణ నష్టమే.

====== పట్ట. హరి ప్రసాద్ =====

# ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జన్మదిన వేడుక

అక్షరవిజేత, నారాయణఖేడ్:నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో కుమారుడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ జన్మదిన సందర్భంగా ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ ఆధ్వర్యంలో కేక్ కాట్ చేసి చరవాణి ద్వారా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, హన్మడ్లు ,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,శివ కుమార్, కొండల్ రెడ్డి, సర్దార్ నాయక్,సంగు పటేల్,సాయి చరణ్,మాజీ సర్పంచ్ సంతయ్య స్వామి,జ్ఞాన్ రెడ్డి,చామకురా పండు,మంచేందర్,భూసి రెడ్డి,ఫయాజ్,నాగరాజు, కృష్ణ,సాయిలు తదితరులు ఉన్నారు



# బాధ్యతలు స్వీకరించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకమండలి

అక్షర విజేత గజ్వేల్ :గజ్వేల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వర్షాభావ నేపథ్యంలో సాదాసీదాగా బాధ్యతలు స్వీకరించినట్లు చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోగా, త్వరలోనే పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గజ్వేల్ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కాగా తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి లకు రుణపడి ఉండడంతో పాటు వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తామని వివరించారు. కాగా వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డైరెక్టర్గా ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదయ్య, నల్ల భానుప్రియ, రామా గౌడ్, నర్సింలు గౌడ్, వెంకటస్వామి లు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కాగా మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ పాలకమండలిచే బాధ్యతలు స్వీకరింపజేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భవనాల యాజమాన్యమే మరమ్మతులు చేయించాలి..

### కలెక్టర్ పి. ప్రావీణ్య



అక్షరవిజేత,హన్మకొండ బ్యూరో చీఫ్:అద్దె భవనాలలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఆయా భవనాల యాజమాన్యమే మరమ్మతులు చేయించి సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల స్థితిగతులపై ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అద్దె భవనాల యాజమానులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని సొంత భవనాలతో పాటు అద్దె భవనాలల్లో కొనసాగుతున్న విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యతో పాటు తరగతి గదులు, వాటర్, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాల గురించి ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్ళని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. అద్దె భవనాల లో గదులు, టాయిలెట్స్, డ్రైనేజీ, విద్యుత్, రంగులు వేయడం, డైనింగ్ హాల్, తదితర మరమ్మతు పనులను భవన యాజమాన్యమే పూర్తి చేయాలన్నారు. కాంపౌండ్ వాల్, భవనాలకు గ్రిల్స్ తప్పకుండా ఉండాలన్నారు. హసన్ పర్తి లో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలతో పాటు ఇతర పాఠశాలలు, కళాశాలల్లో నెలరోజుల్లోగా మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మల్టీ జోనల్ ఆఫీసర్ అలివేలు, జిల్లా సమన్వయ అధికారి ఉమా మహేశ్వరి, హసన్ పర్తి , పరకాల, ఆత్మకూరు, ధర్మసాగర్, భూపాలపల్లి, హంటర్ రోడ్డు, ఎల్కతుర్తి, వరంగల్ వెస్ట్, శాయంపేట, వర్ధన్నపేట, తదితర పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అద్దె భవనాల యజమానులు పాల్గొన్నారు.

# దొచుకున్న ప్రజల సొమ్మును ఇతర ఖాతాలకు మళ్ళిస్తున్న సైబర్ నేరస్థుడు అరెస్టు..




అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ దేశ వ్యాప్తంగా పెట్టుబడుల ముసుగుల్లో ప్రజలను నమ్మించి కోట్లల్లో కోల్లగొట్టిన ప్రజాధనాన్ని సైబర్ నేరగాళ్ళ వ్యక్తిగత ఖాతాలకు మళ్ళీస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన సైబర్ నేరగాన్ని తెలంగాణ సైబం సెక్యూరిటీ బ్యూరో వరంగల్ కమిషనరేట్ విభాగానికి చెందిన వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ సైబర్ క్రైమ్స్ ఏసిపి విజయ్‌కుమార్ వివరాలను వెల్లడిస్తూ తమిళనాడు రాష్ట్రం చ్కెన్నెయి ప్రాంతానికి చెందిన మరియా బెనెడిక్ట్(38) గత కొద్ది రోజులగా దేశ వ్యాప్తంగా ప్రజలను నమ్మించి పెట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బు తిరిగి వస్తుందని మోసం చేసి కోట్లల్లో డబ్బు కొల్లకొడుతున్న సైబర్ నేరగాళ్ళ పోలీసులకు చిక్కకుండా దోచుకున్న డబ్బు మరింత భద్రం చేసుకోనేందుకుగాను సైబర్ నేరగాళ్ళు దొచుకున్న డబ్బును సైబర్ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడి ఖాతాకు మళ్ళీంచేవారు. ఇలా నేరగాళ్ళు మళ్ళీంచిన డబ్బును నిందితుడు బ్యాంక్ నుండి డబ్బును విత్‌డ్రా చేసేవాడు. ఇలా వచ్చిన డబ్బును నిందితుడు క్రిప్టో కరెన్సీ, డాలర్స్‌గా మార్చి తిరిగి సైబర్ నిందితుల సంబంధించి వ్యక్తిగత ఖాతాలకు జమ చేసేవాడు. గత నెల హనుమకొండ నగరంలో పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్ళ చేతుల్లో ముప్పై మూడు లక్షల యాబ్కై వేల రూపాయల డబ్బు నష్టపోవడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు బాధితుడు నష్టపోయిన డబ్బును సైబర్ నేరగాళ్ళు నిందితుడి బ్యాంక్ ఖాతాకు మళ్ళీంచినట్లుగా గుర్తించి పోలీసులకు అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకోని నిందితుడి అచూకీ కనుగోని నిన్నటి రోజున పోలీసులు నిందితుడిని చ్కెన్నెయిలో అరెస్టు చేసి వరంగల్ కమిషనరేట్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలు చరణ్, శివకుమార్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషాను రాజేష్‌రెడ్డి, కానిస్టేబుళ్ళు అంజనేయులు, రాజును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందించారు.

# సేవ చేసే వాళ్లపై దాడి చేయడం సిగ్గు చేటు

### రాష్ట్రం లో కాంగ్రెస్ చేతకాని దద్దమ్మ పాలన..

### బి అర్ ఎస్ మాజీ మంత్రుల వాహనాలపై దాడి

### భగ్గుమన్న బి అర్ ఎస్ పార్టీ నాయకులు



అక్షర విజేత గజ్వేల్ : ప్రజలకు సాయం చేయటం చేతగాక సాయం చేస్తున్న వాళ్ళను చూసి ఓర్వలేక సేవ చేసే వాళ్లపై దాడి చేయడం సిగ్గు చేటు అని బి అర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ వరద సహాయక చర్యల్లో విఫలమైన ప్రభుత్వం .ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం సిగ్గు చేటు అని అన్నారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రులు

హరీష్ రావుతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ వాహనాలపైన కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడి లో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని తీవ్రంగా మండిపడ్డారు. వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వారు నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ నాయకులు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే తాము ప్రజలకు అండగా ఉందామని అది తప్ప అని ప్రశ్నించారు. ఖమ్మంలో జరిగిన దాడికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బాధితులను కాపాడి వారికి అండగా నిలవాలని ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే దారులు చేయడమా ప్రజాపాలన గాలికి వదిలేసి నీచమైన పాలనకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఎన్ని దాడులు చేసిన బిఆర్ఎస్ శ్రేణులను ప్రజల వద్దకు వెళ్లకుండా ఆపలేరన్నారు. ఆడలేక మద్దెల ఒడు అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందన్నారు.అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఇంకా సోయి రాలేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బోధన పెంచాలి

### హెచ్ఎం లకు అవగాహన సదస్సు

### పాల్గొన్న ఝాన్సీ రాణి,భగవాన్ రెడ్డి

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండలంలోని ప్రభుత్వ



పాఠశాలల హెచ్ఎం లకు మర్రిపల్లి ఎం ఆర్ సి భవనంలో బుధవారం జిల్లా విద్య సమగ్ర సమాచారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి మండల నోడల్ అధికారి ఝాన్సీరాణి,కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండలంలోని పిఎస్ యుపిఎస్ కేజీబీవీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ విద్యార్థుల ప్రాథమిక పరీక్ష సక్రమంగా నిర్మించి విద్యార్థుల సమర్థులపై అవగాహన అంచనా వేసి విద్యార్థుల బోధన సక్రమంగా నిర్వహించాలి.పాఠశాలలో విద్యార్థులు 100 శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. వర్షాకాలం కారణంగా పాఠశాలలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా,వర్షపు నీరు పాఠశాల ఆవరణలో నిలవకుండా, పాఠశాలవరంలో శుభ్రంగా ఉంచాలని తగు జాగ్రత్తలు తీసుకొనే విధంగా,పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పాఠశాల ఆవరణలో మొక్కలను పెట్టి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు,సిఆర్పి యాదయ్య, కంప్యూటర్ ఆపరేటర్ అంజనేయులు,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం.

అక్షర విజేత గజ్వేల్ :గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకులుగా బోధన చేసేందుకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కమల కృష్టియాన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కళాశాలలోకామర్స్ -1,తెలుగు -1 మైక్రోబయాలజీ -1మొత్తం 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకి సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులు ఉండాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 50% మార్కులు సంబంధించిన సబ్జెక్టులో ఉంటే సరిపోతుందన్నారు. నెట్ , సెట్ , పీహెచ్డీ , అర్హతలు కలిగిన అభ్యర్థులకి ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం సెప్టెంబర్ 9, 2024. ఉదయం.11.00 ఇంటర్వ్యూకు కళాశాలలో హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ కమల కృష్టియాన తెలియజేశారు.



# ఆదివాసీలు సంయమనం పాటించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
జిల్లాలోని జైనూర్ మండల పరిధిలో ఆదివాసి మహిళపై జరిగిన భౌతిక దాడి నేపథ్యంలో ఆదివాసీలు ఆదివాసి యువత సంయమనం పాటించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో కోరారు బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రభుత్వం తరఫున సహాయం అందించి తగు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు నిందితుడిపై కఠిన శిక్షలు తీసుకునేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని ఆదివాసీ నాయకులు ప్రజలు యువత సంయమనం పాటించాలని కోరారు



అక్షర విజేత

# ఆర్బీఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభమై 90 సంవత్సరాలూ గడిచిన సందర్భంగా కళాశాల స్థాయిలో డిగ్రీ స్థాయి విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించానున్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ఇద్దరు సభ్యులు ఒక జట్టుగా ఏర్పడి పాల్గొనవలసి ఉంటుంది. పోటీలో పాల్గొనే విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని పాల్గొనాల్సి ఉంటుంది. పోటీ రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ స్థాయిలో 1.5 లక్షలు, తృతీయ స్థాయిలో 1 లక్ష, జోనల్ స్థాయిలో ప్రథమ 5 లక్షలు, ద్వితీయ స్థాయిలో 4 లక్షలు, తృతీయ స్థాయిలో 3 లక్షలు, జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి 10 లక్షలు, ద్వితీయ స్థాయిలో 8లక్షలు, తృతీయ స్థాయిలో 6 లక్షలు బహుమతి ఉంటుంది. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ కళాశాలలో ఆన్ లైన్ పేరు నమోదు చేసుకోవాలి.

# కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలి....

**పేద ప్రజల పెళ్ళికి కొండంత భరోసా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్**

**గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

**అక్షర విజేత గజ్వేల్ :**పేద ప్రజల ఇళ్లల్లో పెళ్ళికి కొండంత భరోసాగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంజూరి చేసి వెంటనే లబ్ధిదారులకు అందచేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



గత సంవత్సర కాలంలో పెళ్లిళ్లు చేసుకొని అప్లయి చేసుకున్న లబ్ధిదారులకు నేటికి చెక్కులు అందకపోవడం విచారకరమని అన్నారు. పేద ప్రజలు తమ బిడ్డల పెళ్లిళు చేయడానికి పడే కష్టాలను కళ్ళారా చూసే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రంలో లక్షలాది పేద కుటుంబాలకు లక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పాటు జరిగి తొమ్మిది నెలలు కావస్తున్నా ఒక్క తఫా కూడా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదని అన్నారు. గత సంవత్సర కాలం క్రితం పెళ్లి జరిపిన పేద కుటుంబాలకు లక్ష రూపాయల ప్రభుత్వ సహాయం ఎంతో పెద్దదని వెంటనే చెక్కుల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో నాలుగు, ఐదు వందల మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులకోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని అన్నారు. వెంటనే శాఖల వారీగా ఎస్సీ , బీసీ, మైనారిటీ శాఖల ద్వారా నిధులు సమీకరించుకొని చెక్కులను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ని కోరుతున్నామని అన్నారు.

# గవర్నర్ ను కలిసిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ

**హైదరాబాద్**ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ అడాక్ కమిటీ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసారు. గణేషుడి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని గవర్నర్ను ఆహ్వానించారు. వినాయక చవితి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు పూజలో గవర్నర్ పాల్గొంటారు. వినాయక చవితి ఉదయం 11 గంటలకు మొదటి పూజలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

# వరద బీభత్సాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించాలి

**హైడ్రా వంటి కార్యక్రమాలను ప్రాంతాలకు అతీతంగా ఆక్రమణల తొలగించడానికి దేశమంతటా చేపట్టాలి..**

**కాలువలు ప్రాజెక్టులు చెక్ డ్యాములు రోడ్ల పై దృష్టి సారించి నష్టనివారణ చర్యలు పాలకులు చేపట్టాలి...**

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ :**

అల్పపీడనం ఏర్పడి వాయుగుండం గా మారిన ప్రతి సారీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న ప్రాణ, ఆస్తి, పంట నష్టముతో పాటు అనేక కాలువలు ప్రాజెక్టులు చెక్ డ్యామ్లకు కూడా నష్టము జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వాలు సీరియస్గా పట్టించుకోవాలి . అక్కడక్కడ పేదల ఇండ్లు కొట్టుకుపోవడమే కాకుండా ఆ ఇంట్లోని కుటుంబ సభ్యులు వరదల్లో కొట్టుకుపోవడాన్ని గమనించినప్పుడు పక్కా ఇండ్ల నిర్మాణానికి బృహత్ ప్రణాళిక చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అని అర్థమవుతున్నది. ప్రభుత్వ సహకారం అందక అరకొరగా ఉన్న ఇంటి స్థలంలో ఆర్థిక భారం కారణంగా నాలుగు రేకులు వేసుకుని తాత్కాలికంగా నివాసం ఏర్పరచుకుంటున్న వాళ్ళు గుడిసెలు ఇతరత్రా సౌకర్యాలు కల్పించుకుంటూ పొట్ట పోసుకుంటున్న కుటుంబాలు అనేకం. ముఖ్యంగా గోదావరి కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి లంక గ్రామాల దుస్థితిని గనుక గమనించినప్పుడు ఆందోళనకరంగా ఉంటుంది . ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గమనించినప్పుడు పట్టణాలతోపాటు గ్రామాలలోనూ ముంపు గ్రామాలలోనూ పడవలలో ప్రయాణం చేయవలసిన పరిస్థితులు ఒకవైపు ఉంటే మరొకవైపు గుక్కెడు మంచినీళ్లకు నోచుకోక అందని ఆహార పొట్లాల కోసం అర్రులు చాచి దీ నంగా బతకాల్సినటువంటి గడ్డు పరిస్థితులు పేదలతో పాటు మధ్యతరగతి కుటుంబాలకు కూడా తప్పడం లేదు. అనేక ప్రాంతాల్లో ఇండ్లపైకి ఎక్కి తలదాచుకున్న వాళ్లు , వ్యవసాయ బావుల దగ్గర రైతులు, పశువుల కాపర్లు,కూలీలు,ఎందరో వరద బీభత్సంలో కొట్టుకుపోతుంటే మరికొన్ని ప్రాంతాలలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం తో పాటు ఇంట్లోనే వస్తువులు ఆహార పదార్థాలు తడిసి ముద్దయి నీటిలో కొట్టుకుపోతుంటే ఇబ్బందులు పడుతున్న ప్రజల బాధ వర్ణనాతీతం.

**కష్టమైనా కఠిన చర్యల తోనే పరిష్కారం :-**

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో కుంటలు చెరువులు, ఆక్రమణలకు గురై వరద నీరు దారి మళ్లించబడుతున్న సందర్భంలో అనివార్యంగా నివాస ప్రాంతాలలోకి వరద చేరి ముంపు ప్రాంతా లుగా మిగిలిపోతూ దయనీయ పరిస్థితులు ఏర్పడడాన్ని వరదల సందర్భంలో మనం చూస్తున్నాం .ఆగస్టు 30, 31, సెప్టెంబర్ 1 మూడు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు ఎనలేని నష్టాన్ని చవిచూడవలసి వచ్చింది. ఒకవైపు ప్రభుత్వా ప్రభుత్వాల యొక్క తోడ్పాటు కృషి అధికారుల యొక్క తీరికలేని పని పరిస్థితులను గమనించవచ్చు .అంతే స్థాయిలో ప్రజాప్రతినిధులు కూడా ముంపు ప్రాంతాలలో పర్యటించి సరైన సూచనలతో ప్రజలకు భరోసా ఇస్తున్న సన్నివేశాలు అనేకం.జరగుతున్న నష్టం అపారం,మన కృషి సరిపోని పరిస్థితి.మరొకవైపు ప్రకృతితో పోరాటం..... అవసరమైన చోట లక్షల ప్యాకెట్ల ఆహార పదార్థాలను తయారుచేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లుగా మనం వార్తల్లో చూస్తున్నాం. అయితే ఈ దుర్భర పరిస్థితులకు ప్రధానమైనటువంటి కారణాలను కనుక అన్వేషిస్తే ఇటీవల కాలంలో హైదరాబాదులో జరుగుతున్నటువంటి కుంటలు చెరువులోని ఆక్రమణల తొలగింపు కార్యక్రమం సందర్భోచితం , పరిష్కారమని కొంత ఆలస్యంగానైనా పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో నిబద్ధతగా కట్టుదిట్టంగా రాజకీయాలకు పార్టీలకు అతీతంగా నిర్వహించవలసిన అవసరం ఎంతో ఉన్నది .తద్వారా ప్రస్తుతము కొంత ఇబ్బంది లేదా ఘర్షణ వైఖరి తలెత్తినప్పటికీ శాశ్వతంగా వరద ముప్పును తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. తద్వారా అనేక ప్రాజెక్టులు కాలువలు చెక్ డ్యాములు కుంటలు రోడ్లను తెగిపోకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. "ప్రకృతిని ఆపడానికి ప్రయత్నించిన ప్రతిసారి కూడా ప్రకృతి ప్రకోపిస్తే దాని పర్యవసానాన్ని మనం అనుభవించక తప్పదు అనే ప్రకృతి సూత్రాన్ని ప్రభుత్వాలు ముందుగా ఆకలింపు చేసుకొని ఆక్రమణకు గురైనటువంటి



ప్రాంతాలను నిర్ధారించి వాటి నిర్మూలన ద్వారా తిరిగి మామూలు పరిస్థితులను కొంతవరకైనా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నప్పుడు చట్టబద్ధంగా ఆ సంస్థలను నెలకొల్పి వరద ముప్పును తప్పించి ప్రజలకు మేలు చేయవలసినటువంటి బాధ్యత సత్తా పాలకులదే ." ప్రస్తుతం హైదరాబాదులో హైడ్రా పేరుతో కొనసాగుతున్నటువంటి ఈ చర్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ గ్రామీణ ప్రాంతాల వరకు కూడా విస్తరించడం ద్వారా ప్రస్తుత వాయుగుండం కారణంగా రెండు రాష్ట్రాలు ఏ నలేని నష్టాన్ని చవిచూడవలసి వస్తున్న నేపథ్యంలో కొంతవరకైనా రక్షించుకోవడానికి అవకాశం ఉన్నది. ఇదే సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రభుత్వాలకు మద్దతు ఇవ్వడం కూడా చాలా అవసరం . ఒక విప్లవాత్మక కార్యక్రమం తీసుకున్నప్పుడు అది మెజారిటీ ప్రజానీకానికి ఉపయోగపడినప్పుడు అక్రమార్కులకు వ్యతిరేకమైనప్పటికీ దానిని ప్రోత్సహించే పద్ధతిలో ప్రభుత్వానికి ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు సహకరించినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలకు అనేక రాజకీయ పార్టీల నుండి మిశ్రమ స్పందన ఉన్నప్పటికీ ప్రజా సంఘాలు బుద్ధి జీవులు మేధావులు ఈ చర్యలను సమర్థిస్తున్న విషయాన్ని మనం ఆకలింపు చేసుకోవాలి .అదే రకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కొనసాగించడం ద్వారా వరద ముప్పును తగ్గించుకోవడం భారీ నష్టాల నుండి కాపాడుకోవడం ప్రభుత్వ అనవసరపు వ్యయాన్ని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది . ఇదే సందర్భంలో నిర్మిస్తున్నటువంటి ప్రాజెక్టులు కాలువలు రోడ్లను నాణ్యతగా నిర్మించడానికి ప్రభుత్వాలు పూనుకోవాల్సిన అవసరం ఉంది. అవినీతికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే ఇలాంటి భారీ వరదలను కూడా తట్టుకొని నిలవ గలవు తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బరాజుల నిర్మాణంలో జరిగినటువంటి అవినీతి కారణంగా ప్రస్తుతం నీటిని నిలువ చేయలేని పరిస్థితులు ఉన్న విషయం అందరికీ తెలిసిందే కదా ! మానవ తప్పిదం, అక్రమార్కుల ఆక్రమణలు, ప్రకృతి ప్రకోపం, కారణాలు ఏవైనా ఇలాంటి ప్రకృతి బీభత్సం సందర్భంగా జరుగుతున్న నష్టాన్ని తగ్గించే ప్రయత్నాలకుశాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు ,విపత్తుల నుండి రక్షించే దళాలు, ప్రత్యేక నైపుణ్యం పొందిన వాళ్లు మరిన్ని చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను నష్ట నివారణ చర్యలను ముమ్మరం చేయాల్సినటువంటి అవసరం చాలా ఉన్నది. ప్రాంతాలకతీతంగా జరగాల్సినటువంటి ఈ కృషికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించి రాష్ట్రాలలో సంభవించిన విపత్తుకు తగిన ఆర్థిక సహకారాన్ని అందించడంతో పాటు శాశ్వత ప్రణాళికల రూపకల్పనలో కూడా దృష్టి సారించినప్పుడు దీర్ఘకాలికంగా ప్రభుత్వాలపైన అనవసరపు భారం పడదు. ఏ నిర్మాణమైన ప్రారంభించేముందు దీర్ఘకాలం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవినీతికి అక్రమాలకు థా వు లేకుండా నిర్మించే చిత్తశుద్ధి గల పాలకులు ఉన్నప్పుడు మాత్రమే మన ఆలోచనలు అక్షర రూపం తాలుస్తాయి. వరద బీభత్సములో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

సీనియర్ జర్నలిస్ట్ ఆదిల్ తో
వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ..

# అనన్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** గత వారంలో నగరంలోని ఆనంద్ నగర్ లో నాలాలో కొట్టుకుపోయిన రెండు సంవత్సరాల బాలిక అనన్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనన్య తన నివాసానికి సమీపంలో ఆడుకుంటుండగా, ఆమె ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రెయిన్లో పడి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వారి కుటుంబానికి జరిగిన విషాదన్ని వారి గుండె కోతను ఎవరు కూడా పూడ్చలేరని, నా వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రభుత్వం నుండి నాలుగు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేశియ అందిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభుత్వ అధికారులు ప్రమాదకరమైన నాలాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.



అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ప్రజలు సంయమనం పాటించాలి

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

జైనూరు ఘటనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారి పై చర్యలు తీసుకోబడతాయి.

మతాల మధ్య విద్వేషం రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవు.

సోషల్ మీడియా పై జిల్లా పోలీసుల నిఘా.

సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు

జైనూరు నందు 144 సెక్షన్ అమలు, ఇతరులకు జైనూర్ వెళ్ళడానికి అనుమతి లేదు.



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- బుధవారం జైనుర్ నందు జరిగిన ఘటనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ హెచ్చరించారు ప్రజలందరూ సంయమనం పాటించాలని పోలీసు యంత్రాంగం కేసులను నమోదు చేసిందని దర్యాప్తు కొనసాగుతుందని, కాకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని తెలిపారు వదంతులను ప్రచారం చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు సోషల్ మీడియాపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసిందని నిజా నిజాలు తెలుసుకోకుండా ప్రచారం చేసిన వారిపై, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోబడతాయని కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు ముఖ్యంగా జైనుర్ నందు 144 సెక్షన్ అమలులో ఉందని ఇతర ప్రాంతాలవారికి జైనూరు నందు అనుమతి లేదని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు తప్పు చేసిన వారికి శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ తెలియజేశారు

# కబ్జాకోర్లను వదలిపేట్టం - ప్రభుత్వ సలహాదారు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : నిరుపేదలకు అక్రమంగా భూములను అమ్మిన కొందరు కబ్జాకోర్ నాయకులు పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి మోసం చేసారని, వారు ఎంతటి వారైనా వదిలి పెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని రాష్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హెచ్చారించారు. బుధవారం నగరంలోని నాగారం భారతీరాణి కాలనీలో బొందెం చెరువులో అక్రమ కట్టడాలను గుర్తించి ప్రభుత్వం కూల్చివేయడంతో నిరశ్రులైన పేదలను సందర్శించి వారిని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పరామర్శించారు. ఆయన మాట్లా డుతూ మోసపోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. త్వరలో వారికి ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు ఇచ్చి వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా 5 లక్షల రూపాయలు అందిస్తామని హామీనిచ్చారు.

# రామకోటి సంస్థ మట్టి గణపతుల కరపత్రాలు ఆవిష్కరణ

రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం

- మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :మట్టి విగ్రహాలే శ్రేష్టమని వినాయక చవితి సందర్భంగా గత 20 సంవత్సరాల నుండి భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ మట్టి విగ్రహాలనే వాడాలని కరపత్రాలను బుధవారం నాడు మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి చే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీయాదవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే లక్ష్యమని గజ్వేల్ లోని రామకోటి సంస్థ గత 20సంవత్సరాల నుండి నిర్విరామంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణి చేస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. నాడు 20 గణపతిల పంపిణి నుండి మొదలు కొని నేడు 2000 మట్టి గణపతుల వరకు పంపించేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్లాస్టరప్ ప్యారీస్ తో జీవికోటి ప్రమాదం అని ప్రచారాన్ని ఈ కరపత్రాల ద్వారా రామకోటి సంస్థ తెలియజేయడం ఆదర్శనీయం అన్నారు. రామకోటి సంస్థ స్థాపించి 25 సంవత్సరాల నుండి రామ నామాన్ని లిఖింపజేయడం రామకోటి రామరాజు రామభక్తి నిదర్శనం అన్నారు. భవంతుని సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని కొందరికే సాధ్యం అని అది నేడు రామకోటి రామరాజు తన సేవ ద్వారా నిరూపిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమం కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం పాల్గొన్నారు.



# నిజాంసాగర్ ప్రాజెక్ట్ సాయత్రం గేట్లు ఎత్తివేత

పూర్తి సామర్థ్యానికి చేరిన నిజాంసాగర్ ప్రాజెక్టు నీరు

నిండుకుండల నిజాంసాగర్ ప్రాజెక్ట్

అక్షర విజేత నిజాంసాగర్నిజాంబాద్ జిల్లా వరప్రధాని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టటానికి బుధవారం సాయంత్రం వరకు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడానికి ఇరిగేషన్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల మంజీరా నదిలోకి చేయనున్న నేపథ్యంలో మంజీరా పర్యక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటగాని, మంజీరా నదిలోకి వెళ్ళకూడదు అంటూ ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామాలలో దండోరా వేయించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం ఐదు గంటల లోపు నిజాంసాగర్ గేట్లు ఎత్తివేసే ఏర్పాట్లు సాగుతున్నాయి .నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ పరివాహక ప్రాంతం లో భారీ వర్ష సూచన కారణంగా ఈ రోజు సాయంత్రం 5.00గం ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి ,మంజీర నది లోకి వదిలే అవకాశం ఉన్నది .కావున రెవిన్యూ పోలీస్ శాఖ అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసొకొవలసిందిగాగ్రామాలలో దండోరా వేయించాల్సిందిగా ఇరిగేషన్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతం లోకి పశువులు గాని ,గొర్రెలు మొదలగునవి వెళ్లకుండా అలాగే చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు మరియు రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని కోరుతున్నాము. నిజాంసాగర్ ప్రాజెక్ట్ దిగువ పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా చేయవలసిందిగా స్థానిక అధికారుల



# ఒక రోజు వేతనం అందించిన ప్రభుత్వ ఉద్యోగులు

-ఉద్యోగులను అభినందించిన ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలో కురిసిన భారీ వర్షలకు అపార నష్టం సంభవించినందున వరద సహాయార్థం ప్రభుత్వ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనం ఇవ్వడంపట్ల ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ అభినందించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీతో సమావేశం నిర్వహించగా ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఉద్యోగులు రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షలకు నష్టపోయిన ప్రజలను అదుకోనేందుకు ఒకరోజు వేతనం సుమారు 5కోట్ల రూపాయలు వరద బాధితులకు అందజేత ప్రభుత్వ ఉద్యోగులను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. పలువురు సీఎం సహాయనిధికి విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారని, ఈ క్రమంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారని అన్నారు. వరద బాధితుల



కోసం రాష్ట్ర ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం 130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారని అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు నాతో కలిసి సంతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. వరద బాధితుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూల వేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక అని, మనస్పూర్తిగా వారిని అభినందిస్తున్నానని అన్నారు. త్వరలోనే ఉద్యోగ సంఘాలతో సచివాలయంలో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి సమావేశ మవుతారని తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం గొప్ప విషయమని ప్రశంసించారు.

# మహేశ్వరం లో ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సబితా

అక్షర విజేత మహేశ్వరం రాష్ట్రంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, మహేశ్వరం మండల కేంద్రం లోగల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాస్పిటల్ సూపరింటెండెంట్ అమీర్ సిద్దిఖ్,తో హాస్పిటల్ కు సంబంధించిన వైద్య వివరములు, వైద్య సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు, మరియు సిబ్బంది తో వచ్చే రోగుల సంఖ్య సంబంధించిన విషయాలు కూడా క్షుణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ వర్షాభావ ప్రభావం వలన ప్రజలు డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ సంబంధిత ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి మంచి వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్, పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండల పరిధిలో



మంజూరైన 96 సీఎంర్ఫ్ చెక్కులను మహేశ్వరం మండల సర్వసభ్య సమావేశ మందిరంలో నిర్వహించిన




కార్యక్రమంలో ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పిఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్,వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,ఎంపిడిఓ,తో కలిసి లబ్ధిదారులకు అందజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కు పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయండి:

**- కేంద్ర మంత్రి బండి సంజయ్.**

అక్షరవిజేత, కరీంనగర్:సిరిసిల్లలో పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర జౌళి శాఖ



మంత్రి గిరిరాజ్ సింగ్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలో గిరిరాజ్ సింగ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నేతన్నల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడి సరుకు డిపోను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ముడి సరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేర పెంచడంతో పాటు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనపై మంత్రి సానుకూలంగా స్పందించారని డిపో ఏర్పాటు పవర్ క్లస్టర్, మంజూరు పై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 80 శాతం సబ్సిడీ పావలా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు.

# వరద బాధితుల ను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ అర్బన్ లో ముంపు ప్రాంతాల్లో వరద బాధితులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పరామర్శించారు. రాష్ట్రంతో పాటు నిజామాబాద్ పట్టణంలో వరదలు భీబిత్సం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలలో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ నిరుపేదలై అధిక నష్టానికి గురైన వారికి, ఆర్థిక సాయం అందజేస్తూ వారికి భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వరదల వల్ల పలుచోట్ల నాలలోకి భారీగా వదర నీరు వచ్చి చేరడంతో నాలాలు వరదలతో ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి నీరు చేరి రోడ్లు కొట్టుకపోయి భారీ నష్టం జరిగిందన్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోసమీక్ష నిర్వహించారు. సమీక్షలో అధికారులకు ఆదేశాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేసారు. వరద బాధితులకు సహాయక చర్యల్లో ముందు వరుసలో ఉండాలని కోరారు. భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రాణాలతో పాటు ఆస్తులు కాపాడుకోవాలన్నారు. కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయాడం జరిగిందన్నారు. భారీ వర్షాల సమయంలో అత్యవసర సేవల కోసం పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ



ఇప్పిస్తున్నామన్నారు. వరద నష్టంపైన కేంద్రానికి సమగ్ర నివేదిక అందించ్చామని, తక్షణమే కేంద్ర సాయం కోరామని తెలిపారు. జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుండి లేఖ రాయాడం జరిగిందన్నారు. ఎవరు కూడా ఆ ధైర్య పడవద్దని రాష్ట్ర ప్రభుత్వంపై భరోసా ఉంచండి, ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రతిపక్షాలు రాజకీయము చేసి బురదజల్లే సమయం కాదని, విమర్శలు చేయడం మాని ప్రజలకు అందుబాటులో ఉండి సహాయం చేసి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ నష్టపోయిన వారిని ఆదుకోవాలే తప్ప రాజకీయ లబ్దికోసం చౌకబారు మాటలు మాట్లాడొద్దన్నారు.

# సుడిగాలి భీభత్సం తో నేలకొరిగిన భారీ చెట్లు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:సుడిగాలి కి గల కారణాలు అటవీశాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలియానాల వెంకట్ రెడ్డి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కో. ఆర్డినేటర్పర్యావరణం లో మార్పు వల్ల సుడిగుండాలు ఏర్పడి ములుగు జిల్లా మేడారం తడ్వాయి పారెస్ట్ లో భారీ వృక్షాలు ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 120 కిలోమీటర్ల గాలి వేగంతో 200 హెక్టార్లలలో ఉన్న భారీ వృక్షాలు సుడిగాలి బీభత్సం,భారీ వర్షంతో పాటుగా వీచిన ఈదురు గాలులతో 50 వేల చెట్లు నేలమట్టం కావడం ప్రకృతి వైపరీత్యం వల్లే జరిగిందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి అన్నారు. టోర్నడో తరహా గాలులు పెను బీభత్సం సృష్టించాయని తడ్వాయి అటవీ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లిందని గతంలో ఎప్పుడూ జరగని విధంగా గాలులు



విరుచుకుపడి.. చెట్లు నేలకూలటం భాధకారమని వారు అన్నారు

ఈ విధ్వంసంలో అడవిలోని అరుదైన ఎగిస, జువ్వి, నారెప, నల్లమద్ది, తెల్లమద్ది, మారేడు, నేరేడు, ఇప్ప వంటి మిశ్రమ జాతుల చెట్లు కుప్పకూలిపోయాయి.

ఈ గాలి విధ్వంసం గ్రామాల్లో జరిగి ఉంటే భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఉండేదని అన్నారు. ఇందుకు గల కారణాలు అటవీ శాఖ అధికారులు, శాస్త్ర వేత్తలు పరిశోధనచేసి సమగ్ర విచారణ జరపాలని అన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి వరద నీరు.

అక్షర విజేత నిజాంసాగర్ ఉమ్మడి జిల్లాకు వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారింది. బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ దృశ్యాన్ని చూడడానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం తో నిండడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్లు నుంచి నీరు వస్తున్న దృశ్యాల వద్ద ఫోటోలు దిగడానికి ప్రజలు పోటీపడ్డారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టంతో జలకళ నిండుకుందని పోచారం వెల్లడించారు. సాగర్ ఆయకట్టు కు రెండో పంటకు సాగునీటి డోకా లేదు అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గ రైతులకు ఈ ప్రాజెక్టుపై ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రస్తుతం పూర్తి నీటిమట్టం తో సాగర్ నిండుకుండలా మారడంతో రెండో పంటకు డోకా లేదు అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అంతేకాకుండా నిజామాబాద్ పట్టణానికి తాగునీరు అందించడానికి నీటి కొరత లేదు అంటూ ఆయన వెల్లడించారు . నిజాంసాగర్ ఆయకట్టు కింద ఒక లక్ష 15 వేల ఎకరాల ఆయకట్టు ఉంది అంటూ పోచారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్ నిజాం సార్ కాంగ్రెస్ మండల



# నిండుకుండలా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్

**-41గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్న అధికారులు**

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని ఉత్తర తెలంగాణ వరప్రదాయని అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి మరోవైపు భారీ వర్షాల వల్ల వర్షపు నీరు వచ్చి చేరడంతో ఎస్సారెస్పీ డిఈ శ్రీనివాస్, ఏఈలు ఎస్సారెస్పీ అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 1,95 వేల 767, క్యూసెక్కుల యువ ప్రాంతం నుండి వస్తుండడంతో మళ్లీ రెండో విడత 26, గేట్లను ఎత్తి దిగువనగల గోదావరి నదిలోకి నీటిని వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 72.6 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. వర్షపు నీటితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా మూడవ విడత ఎస్సారెస్పీ ఎగువప్రాంతం నుండి అధిక వర్షం, వరద నీరు ప్రాజెక్టులకు వస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా 40, గేట్లు ఎత్తివేసి ఇవ్వాలా దిగువన గల గోదావరి నది పరివాహ



ప్రాంతంలోకి నీటిని వదిలారు. శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా 40, గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతంలో గల గోదావరి నదిలోకి నీరు వదలడంతో, గోదావరి నదిపరివాహ ప్రాంతం ను ఆనుకొని ఉన్న ఆయా గ్రామాల ప్రజలను, అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై గోదావరి నది పరివాహకప్రాంతాల ఆయా గ్రామాల ప్రజలు, చేపలు పట్టేటివారు, గొర్రెలు మేకలు మేపేవారు అటువైపు వెళ్ళకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎస్సారెస్పీ డిఈ శ్రీనివాస్, ఏఈ లు నది పరివాహ ప్రాంతాల మండలాల, డివిజన్ల అధికారులకు అప్రమత్తం చేయాలని, కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేసి, అప్రమత్తం చేయాలని శ్రీరామ్ ప్రాజెక్టు డిఈ శ్రీనివాస్ వివిధ శాఖల సంబంధిత అధికారులను కోరారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# షీ టీమ్స్. కొత్త చట్టాల పై అవగాహన

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి:**ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ నీలిమ మేడం భవాని నర్సింగ్ కళాశాలలో కళాశాలలో షీ టీమ్స్ పైన, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.%ూ. ×%. నీలిమ మేడం మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో కొత్త చట్టాలపై సైబర్ నేరాలపై, షీ టీమ్స్ పైన గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఎటిఎం లి లికార్డ్ వివరాలు,ఓటీపీ లి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేలి వేధింపులపైలి100 లికు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ




లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారుమహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు అదేవిధంగాటీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారుఈ కార్యక్రమం నందు, షీ టీం సిబ్బంది%ూ. ూ. ×%. సలయ్య హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బిజేపి ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయటానికి కుట్రలు

**– ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయటానికి కుట్రలు చేస్తోందని, ఈ రిజర్వేషన్లను రద్దు చేయడం సాద్యం అయ్యే పని కాదని రాష్ట్ర ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం నగరంలోని ఖోజ్జ కాలనీ ప్రైమ్ స్కూల్లో మైనార్టీ 4శాతం రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న ముస్లింలకు మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందని, ఇది రద్దు చేయడం ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు సాధ్యంకాదని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను కేంద్రం రద్దు చేస్తుందని ఎన్నికల సమయంలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దివంగత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కోసం ఎంతో కష్టపడి పోరాడి తీసుకొచ్చామని అన్నారు. ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతూ పోరాడుతూనే ఉన్నానమన్నారు. 4శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.




ముస్లిం రిజర్వేషన్లు ప్రవేశపెట్టామని, వాటిని కాపాడుకోవడం మా బాధ్యత అని అన్నారు. మైనార్టీ పాఠశాలలకు, నివాస భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందని, ముస్లిం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. ఈ రిజర్వేషన్ ద్వారా ముస్లిం మైనార్టీ యువకులు ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని అన్నారు. ఈ రోజు నాకెంతో సంతోషంగా ఉందని రిజర్వేషన్ సాధించి 30 సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు.

# వర్షం పడితే దారి బంద్

**అక్షరవిజేత,గాంధారి:** వర్షాకాలం వచ్చిందంటే భారీ వర్షాలు కురిస్తే బాన్సువాడకు బస్సు బంద్ అవుతుంది గాంధారి మండలంలోని సర్వాపూర్ వాగు వద్ద ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం సర్వాపూర్ వాగుపై బ్రిడ్జి నిర్మించారు బ్రిడ్జి రోడ్డుకు లోతుగా ఉండడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు రావడంతో ఒక్కోసారి గాంధారి బాన్స్ వాడ కు రాకపోకలు రెండు రోజులపాటు నిలిచిపోతున్నాయి దీంతో గాంధారి బాన్సువాడకు రాకపోకలు బంద్ కావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు ప్రత్యామ్నాయంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు నిజామాబాద్ వెళ్లి అక్కడ నుంచి బాన్సువాడ వెళ్లడం లేదా ఎల్లారెడ్డి వెళ్లి అక్కడి నుండి బాన్స్ వాడ వెళ్లడం చేస్తున్నారు దీంతో మండల ప్రజలకు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు ఎలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి అక్కడ నూతన బ్రిడ్జి నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పిల్లలకు పోషణ పక్కడ్ తో మేలు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ**

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మన పెరటి తోటల్లో పండించే ఆకుకూరలు, కూరగాయలు, ఇళ్లలో లభించే చిరుధాన్యాలతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని ఐసిడిఎస్ శంకరంపేట్ సెక్టార్ సూపర్వైజర్ భాగ్యమ్మ స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన పెద్దశంకరంపేట అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం పౌష్టికాహార పోషణ మాసం



పురస్కరించుకొని బాలింతలు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, బలవర్ధకమైన ఆహారంతో రోగాలు దరిచేరవని తెలిపారు. చిన్నపిల్లలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరళ, స్వరూప, ఏఎన్ఎం సునీత, జ్యోతి, ఆశ కార్యకర్త సౌందర్య, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# తెగిపోయిన చెరువు కట్టలను పరిశీలన

**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :** భారీ వర్షాల కారణంగా కృంగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని పెద్ద చెరువు కట్టను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. చెరువులో కుంగిన భాగాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో ఇరిగేషన్ శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సర్వాపూర్ గ్రామాన్ని సందర్శించిన పంచాయితీ శాఖ అధికారి సురేందర్

**అక్షరావిజేత,గాంధారి**గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామాన్ని బుధవారం జిల్లా పంచాయతీ శాఖ అధికారి



సురేందర్ గ్రామాన్ని సందర్శించారు అనంతరం నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పరిశుభ్రత పాటించాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు వర్షాకాలం కారణంగా వ్యాధులు వ్యాపించే ప్రభావం ఉందని అధికారులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలను



# సందర్శించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సబితమ్మ విద్యార్థిని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి అక్కడ మద్యనబోజనం వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సబితా ఇంద్రారెడ్డి,తో అక్కడ ఉన్న చిన్న చిన్న సమస్యలగురించి వివరించగా సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్కారనికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాస నసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ పార్టీలకు నాయకులు, పాల్గొన్నారు.

అక్షర విజేత

# జైత్ పూర్ గ్రామానికి నిలిచిన రాకపోకలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్ పూర్ గ్రామానికి బుధవారం ఉదయం నుండి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బ్రిడ్జి పైన నుంచి వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి ప్రజలు వాగును దాటే ప్రయత్నం చేయకూడదను బ్రిడ్జ్ దాటి రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు

# అంగన్వాడీ సెంటర్లో పోషక వార్షికోత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ లో వేములఘాట్‌లో అంగన్వాడి పిల్లలకు పోషణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంగన్వాడీ సెంటర్లో పోషణ ఆరోగ్య దినం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 0-6 సంవత్సరాల పిల్లల యొక్క బరువులు ఎత్తులు చెస్ట్ కొలత చూసి వాళ్ల యొక్క పోషణ స్థితి తెలియజేయడం జరిగింది. పిల్లలను గుర్తించి వాళ్లకి ఆకలి పరీక్ష పెట్టడం జరిగింది. అనంతరం గర్భిణీలకు పోషక పదార్థాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న అంగన్వాడి టీచర్ నాగమణి ఏ స్ హెచ్ సౌందర్య ఆశ వర్కర్ రూప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం చేసిన మారంపల్లి యువత



**అక్షర విజేత, నందిపేట్ :** డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి సాయన్న గత 10రోజుల కిందట మరణించిన విషయం తెలిసిందే. సాయన్న కొడుకు, కూతురు ఉండగా కూతురు పేరు పైన పోస్ట్ ఆఫీస్ లో సుకన్య యోజనలో 1,03,500 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారికీ పాసుబుక్ అందించారు. ఇందులో భాగంగా సాయన్న క్లాస్ మెంట్స్, అధికారులు గ్రామ యువత, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా సమర్థవంతంగా పని చేయాలి :

## ఎంపీ ఈటల రాజేందర్,

## ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పిఐబి ప్రముఖ పాత్ర - జిల్లా పాలనాధికారి గౌతమ్ పోట్రు




**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజా సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి కూడా చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే... ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్ షాప్ లో ముఖ్యతిథిగా ఆయన పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్బాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని పాలనాధికారి అన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియాకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసం లో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమని రచన జర్నలిజం కాలేజీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మీడియా లో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ రోజు రోజుకు అభివృద్ధి చెందుతోంది.. ఇది మంచి పరిణామమే కావొచ్చు. అయితే ఈ సాంకేతికతను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండడం కలవర పెడుతోంది.కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు. సాంకేతికతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనందరి పై ఉందని సతేంద్ర గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ పిఐబి అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా పండుగను జరుపుకోవాలి

## పెద్దశంకరంపేట ఎస్సై శంకర్

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ స్పష్టం చేశారు. బుధవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీలతో యువజన సంఘాలు, ముస్లిం, పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుగా పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఆన్ లైన్ లో దరఖాస్తు చేయడం ద్వారా పోలీసులు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యత చూపించాలని, మండపాల వద్ద నిరంతరం డ్రమ్ములతో నీటిని సంచులలో ఇసుకను అందుబాటులో ఉంచుకొని ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. నిమజ్జనం సమయంలో ప్రత్యేక బంధవస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పోలీసుల సూచనలు ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని నిమర్జనం సమయంలో డిజె సౌండ్ కు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది స్థానిక నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చిట్టపూర్ గ్రామాన్ని సందర్శించిన డి.ఎల్.పి.ఓ శివకృష్ణ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామన్ని బుధవారం ఆర్మూర్ డివిజనల్ పంచాయతీ అధికారి శివకృష్ణ ఆకస్మికంగా సందర్శించి, బాల్కొండ మండలంలో గల పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గల ప్రాంతాలను, గ్రామంలోని పారిశుద్ధ, పరిశుభ్రత, పనులను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తు నందున సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఆదేశించారు. క్లోరినేషన్ ఖచ్చితంగా చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రోడ్లపై మూరికి నీరు, వర్షపు నీరు, నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఏంపిఓ గంగా మోహన్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ , ఆశ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

## ఎడపల్లి కనకరావు, మరియు మోట కొండూరు సిద్దయ్య





అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం నుండి సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఎడపల్లి కనకరావు మరియు మోట కొండూరు సిద్దయ్య లకు మండల పి ఆర్ టి యు అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పి.ఆర్.టి.యు బృందం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండల పరిధిలో వివిధ గ్రామాలలో విద్యార్థులకు విద్య బోధిస్తూ 2024 సంవత్సరంలో ఎర్రవల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కనకరావుకు, మర్కుక్ మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎన్ టి సి ఉపాధ్యాయులు సిద్దయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని, తమ జీవితంలో ఉపాధ్యాయులు ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని సామాజిక సేవగా భావిస్తూ గత ఎనిమిది నుండి పది సంవత్సరాలుగా మర్కుక్ మండలంలో విధులు నిర్వహిస్తూ తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన వారికి మరోమారు పి ఆర్ టి యు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అక్షర విజేత

## మొండి ప్రాజెక్టులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ గ్రామ పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో గల స్మశాన వాటిక పక్కనే బ్రతుకు తెరువు కోసం కామారెడ్డి ప్రాంతం నుండి జీవనోపాధి నిమిత్తమై వచ్చి కూలి, నాలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కోడిచేర్ల గ్రామానికి చెందిన వ్యక్తి చేపలు పట్టడానికి మంగళవారం రోజున వెళ్లి, కాలుజారి వాగులో పడి గల్లంతయ్యారు. తోటి వ్యక్తి గల్లంతైన విషయం తెలుసుకున్న మోర్తాడ్ ఎస్సై భూపాల విక్రమ్ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి వాగులో గల్లంతయిన ప్రాంతాన్ని మంగళవారం రాత్రి వరకు వెతికారు. మృతదేహం లభ్యం కాకపోవడంతో, దీంతో మోర్తాడ్ ఎస్సై జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించి గజ ఈతగాలను, రిస్క్ టీమ్ ను రప్పించి, బుధవారం రోజున వాగులో గల్లంతైన వ్యక్తి కోసం గాలించారు. బుధవారం మధ్యాహ్నం రైల్వే స్టేషన్ బ్రిడ్జి వద్ద వాగులో కాలు జారిపడిపడి గల్లంతైన సురేష్ వ్యక్తి శవం బయటకు తీశారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవంను పోస్టుమార్టం నిర్వహించి, దర్యాప్తు ప్రారంభించారు.

## ఆర్మూర్ లో చెరువులను తలపిస్తున్న పలు కాలనీలు

-నిద్ర అవస్థలో మున్సిపల్ అధికారులు

-వరదపై సమీక్ష సమావేశాలతో సరిపెట్టుకుంటున్న సిబ్బంది



**అక్షర విజేత, ఆర్మూర్ :** భారీ వర్షలకు ఆర్మూర్ పట్టణంలో పలు కాలనీలు చెరువులను తలపిస్తుండగా అధికారులు నిద్ర అవస్థలో ఉండడం గమనార్హం. వరద పై తీవ్రంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ ప్రజలకు కష్టం కలిగిన అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించిన వరస సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షించిన, మంగళవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సైతం సందర్శించి మున్సిపల్ అధికారులను ఆదేశించిన, పాలకులు, ఉన్నతాధికారుల ఆదేశాలు కింది స్థాయిలో నీరుగారి పోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు, ఆయా కాలనీలా వాసులు మున్సిపల్ అధికారులు తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఓ దశలో కొన్ని కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. కనీసం మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూసిన పాపాన కూడా పోవడం లేదని, మున్సిపల్ పరిధిలోగల ఆయా కాలనీవాసులు మున్సిపల్ అధికారుల తీర్పట్ల అసంతృప్తి, అసహనం, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల మామిడిపల్లి మందిరం వెనుక గల హనుమాన్ కాలనీ పూర్తిగా జలదిబ్బందం అయ్యి అక్కడి ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. రైల్వే ట్రాక్ వద్ద చిన్న కల్వర్టు మాత్రమే నీరు వెళ్లడానికి ఉండడంతో, పై భాగం నుండి వస్తున్న వరద నీటితో ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. గత రాత్రి నుండి కరెంటు లేక, తాగునీరు లేక,ప్రజలు, కాలనీ వాసులు విలవిలలాడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలో కొన్ని ప్రాంతాలలో పేదల ఇండలోకి నీరు వచ్చి చేరింది. హౌసింగ్ బోర్డు కాలనీ సందర్శన కోసం మొక్కుబడిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ రాజు కనీసం కారు దిగకుండానే కలెక్టర్ తో సమావేశం ఉందంటూ వెళ్ళిపోవడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్న ప్రతిసారి తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని, బాధితుల గోడు స్థానిక మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడంలేదని, కనీసం జిల్లా కలెక్టర్ అయిన తమ సమస్యపై దృష్టిని సారించి పరిష్కరించాలని ఆర్మూర్ పట్టణవాసులు కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ప్రజలు భారీ వర్షాలకు బారిన ప్రమాదాల గురు కాకుండా కృషి చేస్తుంటే, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ మాత్రం తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల సర్వత్ర అసంతృప్తి అసంతృప్తి, ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సీ.ఎం. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం పేకాట బెకాతర్ చేసిన, విధుల పట్ల చిత్తశుద్ధి లేని మున్సిపల్ కమిషనర్ పై వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఆకాంక్ష మేరకు, ప్రజల సంక్షేమ లక్ష్యంగా కృషి చేసే అధికారులను నియమించాలని మున్సిపల్ పరిధిలోని ఆయాకాలనీవాసులు, ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వం అభాస్పాలు అవుతుందని, జిల్లా కలెక్టర్ సైతం స్పందించి, విధుల పట్ల చిత్తశుద్ధిలేని ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పై వెంటనే చర్యలు గైకొని ప్రజల్లో విశ్వాసం కల్పించాలని మున్సిపల్ పరిధి లో గల ఆయా కాలనీ వాసులు, ప్రజలు కోరుతున్నారు.

## పార్ట్ టైం ఉపాధ్యాయులను యుద్ధ ప్రాతిపదికన విధుల్లో తీసుకోవాలి

మూడు నెలల జీతాలు విడుదల చేయాలి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-ఆసిఫాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో గత కొన్ని సంవత్సరాలుగా పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ సిబ్బంది గా సేవలందిస్తున్న వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుండి తప్పించడం జరిగింది అధికారుల మనసు మార్చి విధులలో కొనసాగేలా చేయాలని పార్ట్ టైం అవుట్సోర్సింగ్ అసిస్టెంట్ కేర్ టేకర్ మరియు ఐసిటీ సిబ్బంది కలెక్టర్ కి మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ కొక్కిరాల విశ్వప్రసాద్ కి వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రెగ్యులర్ వారి వలె విద్యార్థులకు సేవలందిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడుతున్నామని విద్యా సంవత్సరం మధ్యలో తమని విధులు నుండి తీసివేయడం బాధాకరమని మా జీవితాలు అన్ని రోడ్డు మీద పడ్డాయని వెంటనే మమ్మల్ని కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు అలాగే వెంటనే 3 నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది దుర్గం శ్రీనివాస్ క్రిష్ణ సంపత్ ధర్మేంధర్ సల్మా,సునీల్ విజయ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు



## నవాబుపేట లో చిన్నారిపై కుక్కల దాడి



**అక్షర విజేత:చిగురుమామిడి ప్రతినిధి**కుక్కల దాడి చేసి చిన్నారికి తీవ్ర గాయలైన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కక్కెర్ల మేఘన, శ్రీనివాస్ దంపతుల నాలుగు సంవత్సరాల కూతురు శ్రీహన్సీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో అంగన్వాడి స్కూల్ నుండి ఇంటికి వెలుతున్న క్రమంలో చిన్నారిపై ఒక్కసారిగా పిచ్చి కుక్కలు దాడి చేసి తీవ్ర గాయపరిచాయి. చిన్నారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటిని కట్టడి చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని కుక్కల బెడద నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉధృతంగా ప్రవస్తున్న జోరుపూర్ వాగు



**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలంలోని జోర్ పూర్ వాగు ప్రవాహం ఎక్కువగా ఉండడం వల్ల పంట పొలాల్లో భారీగా వరద నీరు వచ్చి చేరింది. చాలా మేరకు పంటలు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు నీరు రోడ్డు పైన నుంచి కూడా ప్రవహిస్తుంది.

## ఏర్గట్ల లో చైన్ స్నాచింగ్

**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలో బుధవారం చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన దంపతులు ఉప్లూర్ నుండి ఏర్గట్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా దుండగులు వెంబడించి గ్రామ పొలిమేరలోని అపూర్వ స్కూల్ వద్దకు రాగానే ద్విచక్ర వాహనంపై వెనకాల కూర్చున్న మహిళా మెడలోంచి బంగారు చైన్ లాక్కొని వర్షకొండ గ్రామం వైపు వెళ్తుండగా గమనించిన స్థానికులు వారిని వెంబడించగా తప్పించుకుని పారిపోయారని స్థానికులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బోధన్ సిఐగా వెంకట నారాయణ

నిజామాబాద్ ట్రాఫిక్ సిఐగా వీరయ్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ ల బదిలీ చేస్తు మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ ట్రాఫిక్ సిఐగా పని చేస్తున్న వెంకట నారాయణను బోధన్ పట్టణ సిఐగా బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. అయన బుదవారం బోధన్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ట్రాఫిక్ సిఐగా బోధన్ లో పని చేస్తున్న వీరయ్యను నియమించారు. గత నెలలో 8 మంది సిఐలకు బదిలీ చేసిన వారి పోస్టింగ్ లు తరువాత నిలిచిపోయాయి. కాని ట్రాఫిక్ సిఐ వేంకట నారాయణ గతంలో జరిగిన బదిలీలో ఎక్కడైతే పోస్టింగ్ ఇచ్చారో అక్కడికే తిరిగి పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం.

## 5 లక్షల ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలి



**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా మోతే మండలం నామవరం స్టేజి వద్ద ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని కోదాడ ముదిరాజ్ సంఘం కన్వీనర్ మూసి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... భారీ వర్షాలకు నష్టపోయినటువంటి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, చనిపోయిన వారికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడం, ఇల్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇల్లు, నీట మునిగిన పొలాలకు పదివేల రూపాయలు, ఆవులు, గేదెలు, మేకలు, చనిపోయిన వాటికి 50 వేల రూపాయలు ప్రభుత్వం సహాయం చేస్తామని చెప్పడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. మత్స్యకారుల కుటుంబానికి కనీసం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

అక్షర విజేత

## ఎమ్మెల్సీని కలిసిన నవేగాం యువకులు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని



ఎమ్మెల్సీ విఠల్ నివాసంలో నేడు నవేగాం యువకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం గ్రామ సమస్యలను ఎమ్మెల్సీదృష్టికి తీసుకెళ్లనున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపినారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, హర్షద్ తదితరులు ఉన్నారు.

## కాగజ్ నగర్లో నేడు సామాజిక తనిఖీల ప్రజా వేదిక




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఏపీవో బుచ్చన్న తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి డీఆర్డీవో దత్తా రావు, డీవీవో కృష్ణమూర్తి హాజరవుతారన్నారు. సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలి

సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్

అక్షరవిజేత కోదాడ వర్షభీభత్సం కారణంగా పట్టణంలోని పలు వార్డులలో సామాన్య ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో బియ్యం, ఉప్పు, పప్పు, బట్టలతో సహా తడిచిపోయి తీవ్రంగా నష్టపోయారని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడలోని బంజరు కాలనీ, మాతానగర్,



సాయిబాబా టాకీస్, తమ్మర వాగు ప్రాంతం, చెరువు కట్ట బజారు ప్రాంతాల్లోని బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా కాలువలు, చెరువులు, కుంటలను కాపాడాలని అధికారులను కోరారు.

## ఒక నెల జీతం విరాళంగా ప్రకటించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు వరద బాధితుల కోసం ఒక నెల జీతం విరాళంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి సీఎం సహాయ నిధికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీల ఒక నెల జీతం విరాళంగా వెల్లడించారు.

## బాధిత కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. బుధవారం నగరంలోని పలు చోట్ల ఇళ్ళు కూలిపోవడంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోటగల్లిలో రెండు రోజుల క్రింద పసికంటి రాజేష్ ఇళ్ళు కూలిపోవడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన సంఘటనపై ఆర్డీఓ తో ఫోన్ లో మాట్లాడారు. ఇప్పటివరకు నష్టపోయిన బాధిత కుటుంబాలు ఎన్ని అడగగా తడబడిన ఆర్డీఓ పై మండిపడ్డారు. సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలన్నారు. నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుసర్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో శిథిల అవస్థలో ఉన్న ఇళ్లపై దృష్టి పెట్టాలని ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత



కుటుంబాలకు యుద్ధ ప్రాతిపదకన ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆన డిమాండ్ చేసారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే బాధిత కుటుంబాలకు, అర్హులైన ప్రజలకు మంజూరు చేయాలనీ ఆయన కోరారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం కింద రావాల్సిన ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూస్తానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని తన వంతు ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, అంత రెడ్డి హరీష్ రెడ్డి, భాను, సురేష్, సుగంధం హరీష్, భాస్కర్, మఠం పవన్, ముందడ పవన్, మరవర్ కృష్ణ, బాబీ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఏసిపి పురుషోత్తం రెడ్డి,సీఐ సైదా –

అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి గజ్వేల్ సీఐ సైదా ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. వినాయక చవితి వినాయక మండపాల ఆర్గనైజర్స్ ని మరియు పట్టణంలోని ప్రముఖులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ మారుతి ఫైర్ సేఫ్టీ సిఐ మరియు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రెవెన్యూ అధికారులు తో సమావేశంలో వినాయక చవితి పండగ సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలో వారు సూచించారు. సందర్భంగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి గజ్వేల్ సిఐ సైదా గజ్వేల్ ఎలక్ట్రిసిటీ ఏఈ మారుతి లో మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర ఎవరు కూడా కరెంటు వేసుకోవద్దని మీకు కరెంటు సప్లై కావాలంటే మాసిబ్బందికి చెప్తే వాళ్ళు సహకరిస్తారని అలాగే పోలీసు వారు ప్రవేశపెట్టిన ఆన్లైన్ యాప్ లో మీ యొక్క వినాయక మండపాల వివరాలు తెలియ పరవాలని వినాయకమండపం వద్ద రోజు ముగ్గురి కంటే ఎక్కువ నిద్రించాలని ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మీకు సహాయపడతారని అటు పోలీసులు ఇటు ఎలక్ట్రిసిటీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది వినాయక మండపాలు




పెట్టిన దగ్గర నుండి నిమజ్జనం వరకు కూడా పర్యవేక్షిస్తారని అలాగే మండపాలలో దీపాలు పెట్టి అజాగ్రత్తగా ఉండడంతో అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని వాటిని నివారించేందుకు సిబ్బంది ఎప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు అలాగే గజ్వేల్ ప్ర జ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మూడు చెరువులను ఎంపిక చేసినట్లు వాటి రూట్ మ్యాప్ కూడా నిర్వహించినట్లు వినాయక మండపాల యజమానులు శోభాయాత్ర నిర్వహించే సమయంలో కానీ వినాయకున్ని తీసుకొచ్చే సమయంలో డ్రైవర్ కండిషన్ బాగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ చైర్మన్ పై కేసు నమోదు

(అక్షర విజేత,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :

పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి పై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వివరాలకు వెళితే.. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో మీర్జానుకుంట ఎఫ్టిఎల్లో గత సంవత్సరం బతుకమ్మ ఘాట్ నిర్మించారు. దాదాపు 2 వేల గజాల్లో మట్టి నింపినందుకు అప్పట్లో ఇరిగేషన్ అధికారులు పోచారం మున్సిపల్ కమిషనర్కు నోటీసులు జారీ చేశారు. చెరువులో నింపిన మట్టిని తొలగించాలని లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ అండదండలతో కుంటలో మట్టిని తొలగించకుండా పోచారం మున్సిపాలిటీ అధికారులు.. ఇరిగేషన్ అధికారుల ఆదేశాలు పట్టించుకోలేదని విమర్శలున్నాయి.స్థానిక కౌన్సిలర్ వెంకటేష్ గౌడ్ జిల్లా కలెక్టర్కు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థ దూకుడుతో జిల్లా



ఇరిగేషన్ అధికారులు చెరువుల కబ్జాపై చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అన్నోజిగూడ మీర్జానుకుంటలో బతుకమ్మ ఘాట్ నిర్మించినందుకు గాను చైర్మన్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ పై ఇరిగేషన్ ఏఈ పరమేశ్వర్ పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోచారం పోలీసులు 324(4), 279, బీఎన్ఎస్, 3 పీడీపీపీఏ సెక్షన్ల కింద (ఎఫ్ ఐ ఆర్ 411/2024) కేసు నమోదు చేశారు.

## మంత్రాల చెరువు కట్టపై లైటింగ్ సిస్టమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ ఆర్.సి.ఐ రోడ్డులో గల మంత్రాల చెరువు యందు సుందరీకరణ చేసే పనులను ఒక యజ్ఞంలా తీసుకొని మిషన్ మంత్రాల చెరువు లో చేసిన అభివృద్ధి పనులలో భాగంగా కట్ట వెంబడి ఒక కోటి రూపాయల హెచ్.యం.డి.ఏ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన లైటింగ్,సిస్టమ్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి, ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీపలాల్ చౌహాన్ ,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి ,కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు,మహిళా నాయకురాళ్ళు, మీర్ పెట్ బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :** వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, గౌతమ్ పొట్రు, ఐ ఎ ఎస్ పోస్టర్లను ఆవిష్కరించారు.పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టి జి పి సి బి నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్ మరియు ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు టి జి పి సి బి సిద్దమౌతుంది. మట్టి గణపతి ద్యారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హొర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్యారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోంది.చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు. చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ చైతన్యవంతం చేసే ప్రయత్నం చేసారు. ఈ కార్యక్రమంలో టి జి పి సి బి,ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి.రాజేందర్ సూచనల మేరకు వారి ఆఫీసు సిబ్బంది జి. లింగయ్య ఎ ఈ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి..

## అధికారులను ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్...




**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, సాగునీటిపారుదల, మైనింగ్, మత్స్య, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో ఏర్పాట్లు,నిమజ్జనానికి సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జనానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతాలలో ఒక్కో ప్రాంతంలో సీనియర్ జిల్లా అధికారితో పాటు మరొక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య, విద్యుత్తు, రెవెన్యూ, పోలీసు శాఖ, సాగునీటిపారుదల శాఖల అధికారులతో పాటు తగినంత సిబ్బంది నిమజ్జన ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తారన్నారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని విధులు నిర్వహించే విధంగా కేటాయిస్తామన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బందికి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాలలో క్రేన్లను సిద్ధం చేయాలని మైనింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాల కు విజయవంతంగా పనిచేద్దామన్నారు. ట్రాఫిక్ కు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఉత్సవాల నిర్వహణ కు కృషి చేయాలన్నారు. గణేష్ ఉత్సవాల కు అందరూ సహకరించాలన్నారు. వాహనాలను నడిపేందుకు మంచి డ్రైవర్ల నియమించుకోవాలని ఉత్సవ కమిటీల ప్రతినిధులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు తాము అంత సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్,హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో తాగునీరు, తదితర ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలో సాగునీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో 8 చెరువుల వద్ద, అదేవిధంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 14 చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగునీటిపారుదల, మున్సిపల్ అధికారులు వెల్లడించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరాను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. మండపాలకు అందించే విద్యుత్ సౌకర్యానికి ఎలాంటి రుసుము వసూలు చేయవద్దని ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని డిఎంహెచ్ఓ లలితా దేవి తెలిపారు. అన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జన ఏర్పాట్లను చేస్తామని హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్ అన్నారు. పరకాల పరిధిలో ఐదు నిమజ్జన పాయింట్లు ఉన్నాయని ఆర్డీఓ డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జనానికి సంబంధించి శోభాయాత్ర గురించి తమకు ముందస్తు సమాచారం అందించాలని, అందుకు తగిన బందోబస్తు ఏర్పాట్లను చేసేందుకు వీలుంటుందని అన్నారు. నిమజ్జనం చేసే చెరువుల వద్ద అధికారులు బారీకేడింగ్ ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల గురించి హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్రృతంగా ప్రవహిస్తున్న ఎల్లమ్మ వాగు

## ఇందుర్తి -కోహెడ ల మధ్య రాకపోకల నిలిపివేత

## పరిశీలించిన ఎస్.ఐ బండి రాజేష్

**అక్షర విజేత: చిగురుమామిడి ప్రతినిధి** గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల్లో చెరువులు నిండి ముత్తడి పోస్తున్నాయి. ఇందుర్తి సంఘజీపేట చెరువు అదే విధంగా ఇందుర్తి-కోహెడ మెయిన్ రోడ్డుపై ఉన్న బ్రిడ్జిపై నుండి ఎల్లమ్మ వాగు(మోయతుమ్మెద వాగు)ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది అటువైపు ఎవరు వెళ్లకుండా ఇరువైపుల కంచే తో పాటు భారీ కేట్లను రెవెన్యూ పోలీసు శాఖల అధికారులు ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా గ్రామాల్లో తహసిల్దార్ రమేష్ ,ఎస్.ఐ బండి రాజేష్ లు వారి సిబ్బందితో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ఏదైనా అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు వెళ్లకూడదని వారు హెచ్చరించారు ఏదైనా వర్షంతో వరదలతో నష్టం జరిగితే వెంటనే పోలీసు, రెవెన్యూ ఇతర అధికారులను సమాచారం అందించాలని తెలిపారు.



# కంప చట్లను తొలగించి దళితులకు అండగా

## సత్య హరిచంద్ర పౌండేషన్ జూపల్లి



**అక్షరవిజేత,చారకొండ:** దళితుల స్మశాన వాటికలో కంప చెట్లను తొలగించి అండగా నిలిచిన జూపల్లి సత్యహరిచంద్ర ఫౌండేషన్.బుధవారం చారకొండ మండలం జూపల్లి గ్రామం ఎస్సీ స్మశాన వాటిక గత పది సంవత్సరాలుగా కంపచెట్లతో నిండిపోయి వ్యక్తి చనిపోతే దాన సంస్కరాలు చేయడానికి చాల ఇబ్బందిగా ఉంటే అంబేద్కర్ యువ సంఘం ఆధ్వర్యంలో సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి స్మశాన వాటికలో ఉన్న కంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించి ఎస్సీలకు అండగా నిలిచారు.జూపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శాంతినగర్ శివారులో ఘోర ప్రమాదం

## కారు ట్రాక్టర్ ఢీ

## మధ్యలోనుంచి తెగిన ట్రాక్టర్

## నుజ్జు నుజ్జాయిన కారు



**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని శాంతినగర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవే అథారిటీ ప్రభుత్వ వాహనం ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలు అయింది. కారు నుజ్జు నుజ్జు అయింది. ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త, నిర్లక్ష్యంగా అతివేగంగా హైవేపై డ్రైవింగ్ చేస్తూ విజయవాడ నుండి ఖమ్మం కు వయ కోదాడ గుండ వెళుతున్న కారును ఢీకొనడంతో కారులో ఉన్న పవన్ ట్రాక్టర్ డ్రైవర్ గోపి లకు గాయాలయ్యాయి. కారు ఓనర్ దరఖాస్తు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్ ఐ లింగారెడ్డి తెలిపారు.

# కిలీ సర్టిఫికెట్ల బాగోతం..

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** ఏకంగా తాసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి ఇంటి నుండే నకిలీ సర్టిఫికెట్లు జారీ..వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్ మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..పోలీసుల విచారణలో బయటపడ్డ నమ్మలేని నిజాలు. డబ్బులు ఇస్తే ఎ సర్టిఫికెట్ అయినా ఐదు నిమిషాల్లో తయారు చేస్తారు..ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.సర్టిఫికెట్ తయారు చేయడానికి సహకరించిన డిటిపి, స్టాంపు, సంతకం ఫోర్జరీ, దళారి ఇలా నలుగురు అరెస్ట్..నకిలీ సర్టిఫికెట్లు తీసుకున్న మరో నలుగురిని అరెస్టు చేసినట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## నవవధువు ఆత్మహత్య

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం తక్కల్లపెల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది



వివాహమై పుట్టింటికి వచ్చిన తడగొండ భాగ్యలక్ష్మి(25) నవ వధువు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆగస్టు 18 వ తారీఖున ఉదయ్ కిరణ్ తో వివాహం జరిగింది.మంగళవారం పుట్టింటికి వచ్చిన భాగ్యలక్ష్మి తల్లిదండ్రులు మల్యాల మండల కేంద్రానికి తమ పని కోసం ఉదయం వెళ్లి అందాద 1 గంట సమయంలో ఇంటికి వచ్చి బాత్రూం వెళ్దామని చూసేసరికి భాగ్యలక్ష్మి ఇనుపరాటుకు ఉరివేసుకొని ఒక చిన్ని తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి గమనించి పోలీసులకు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలు తన చేతి పైన తన చావుకి ఎవరు కారణం లేదు నాకు ఈ లోకంలో ఉండాలని ఇష్టం లేదని చెప్పేసి తన చేతి పైన రాసుకొని చనిపోయిందని గుర్తించారు.మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## రెహానా బేగం కు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు



అక్షర విజేత మహేశ్వరంతెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో పిజిటి జువాలజి గా విధులు నిర్వహిస్తున్న రెహానా బేగం మేడం కి 2024 విద్యా సంవత్సరానికి రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది.రెహానా బేగం, మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత భాధ్యత పెంచిందని,విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.అవార్డు రావడం పట్ల ప్రిన్సిపాల్ ధనుంజయ్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు

## వరద ల్లో నష్ట పోయిన వరద బాధితులకు అండగా సిద్దిపేట వైద్యులు

సిద్దిపేటవరద బాధితులకు మావంతు సహాకారం అందిస్తా అంటూ దాతృత్వం చాటుకున్న సిద్దిపేట ఐ ఎం ఏ వైద్యులు.లక్ష రూపాయల చెక్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కు అందజేసిన సిద్దిపేట వైద్యులు.
రాష్ట్రం లో గత 5రోజులు కురుస్తున్న వర్షాలకు ఖమ్మం, మహబూబాబాద్ లో వరదలు కారణంగా,నష్టపోయిన వరద బాధితులకు సిద్దిపేట వైద్యులు లక్ష రూపాయలు సహకారం అందించారు.లక్ష రూపాయల చెక్కును మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కు అందించారు. ఈ సందర్భంగా వారిని హరీష్ రావు అభినందించారు. వైద్యులు సహకారం అందించడం సంతోషమని కష్ట సమయాల్లో ఆపద లో ఆదుకోవాలని అండగా నిలబడాలని హరీష్ రావు తెలిపారు.. ఈ కార్యక్రమం లో డా, భాస్కర్ రావు, డా, సతీష్,డా, శ్రీనివాస్ డా, రవికాంత్,డా,సదానందం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలకు శానిటరీ, ఎన్ ఓ సి సర్టిఫికెట్స్ ఇచ్చిన సిద్దిపేట మున్సిపల్ అధికారి మాధవి ని విధుల నుండి తొలగించాలి









అక్షర విజేత సిద్దిపేటలేనిపక్షంలో సిద్దిపేట మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహిస్తాం.సిద్దిపేట మున్సిపల్ ఆఫీసులో పంచాయతీ సెక్రటరీ మాధవి శానిటరీ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తు సిద్దిపేట బైపాస్ రోడ్ లో ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు సరైన వసతులు లేకున్నా పాఠశాల బిల్డింగ్ పూర్తిస్థాయి నిర్మాణం కాకముందే అన్ని వసతులు ఉన్నట్లు మే నెల 18వ తేదీనేలి శానిటరీ మరియు ఎన్ ఓ సి సర్టిఫికెట్లను ఇష్యూ చేశారు. కానీ ఇప్పటికీ ఈ బిల్డింగు అసంపూర్తిగా నిర్మాణ దశలోనే ఉన్న విషయం సిద్దిపేట పట్టణ ప్రజలందరికీ తెలిసిన విషయమే. పాఠశాలలో ఉండే హాస్టల్ విద్యార్థులే వారం క్రితం నీటి సదుపాయం లేక రెండు రోజులుగా స్నానం చేయలేదని, వసతులు బాగా లేవని ఆందోళన చేసిన విషయము వివిధ వార్త పత్రికల్లో వచ్చినది. అదీ కాకుండా సానిటరీ ఇన్స్పెక్టర్ పాఠశాలను ఇన్స్పెక్షన్ చేసి ఇవ్వాల్సిన సర్టిఫికెట్లను పంచాయతీ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహించే మాధవి ఏ విధంగా సానిటరీ మరియు ఎన్ ఓ సి సర్టిఫికెట్స్ ఇచ్చారో అర్థం కావడం లేదు. ఇచ్చిన సర్టిఫికెట్ లో కూడా అనేక తప్పులు దొర్లాయి.ప్రభుత్వ పర్మిషన్లు లేని ప్రైవేటు విద్యాసంస్థలకు డబ్బులకు కక్కుర్తి పడి ఫైర్ సర్టిఫికెట్లు, సానిటరీ %ః% ఎన్ ఓ సి సర్టిఫికెట్లు ఇవ్వడం సర్వసాధారణం అయిపోయింది. తక్షణమే ఇట్టి విషయంపై సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపి పంచాయతీ సెక్రెటరీ మాధవి పై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాల బిల్డింగ్ ఇచ్చిన శానిటరీ %ః% ఎన్ ఓ సి సర్టిఫికెట్లను రద్దు చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. విప్లవ అభినందనలతో . ఎస్.వి.శ్రీకాంత్ ఎం ఏ , ఎల్ ఎల్ బి. పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





## పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, తొలగించడం దుర్మార్గమైన చర్య

**మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్**



హైదరాబాద్ సెప్టెంబర్ 4;సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలు ను ఏకకాలంలో విధుల నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దీన్ని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మూడు నెలలుగా జీతాలు చెల్లించరు. ఇదేంటని అడిగినందుకు ఉద్యోగాల నుండి తొలగిస్తారు.. ఇదేనా మీ ప్రజా పాలన? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం? అని నిలదీశారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బతుకులను ఆగం చేశారని మండిపడ్డారు.మరోవైపు మీ నిర్లక్ష్య, అర్థం లేని నిర్ణయం వల్ల వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## పవర్ లూం క్లస్టర్ ను మంజూరు చేయండి

**యార్న్ డిపోను ఏర్పాటు చేయండి..**

**సబ్సిడీని 80 శాతానికి పెంచండి**

**పావులా వడ్డీకే రుణాలందించండి**

**కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను**

**కలిసిన బండి సంజయ్..**



హైదరాబాద్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కోరారు. దీంతోపాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో యార్న్ డిపో, ను ఏర్పాటు చేయాలని విజ&ఝప్తి చేశారు. అట్లాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని కోరారు. ఢిల్లీలో గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేయడంవల్ల వేలాది మంది నేత కార్మికులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ముఖ్యంగా యంత్రాల ఆధునీకరణతోపాటు ఉత్పాదకతను, కార్మికుల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.అట్లాగే యార్న్ డిపో ఏర్పాటువల్ల సిరిసిల్లో నేత కార్మికులకు ముడి సరకులు సులభంగా తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ప్రస్తుతం నేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, పెరిగిన ఖర్చులవల్ల ముడిసరకులను కూడా కొనుగోలు చేయడం కష్టమైందన్నరు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 80 శాతానికి పెంచడంతోపాటు పావులా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బండి సంజయ్ విజ&ఝప్తిపట్ల జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.